ANDHRA JYOTI; Vijayawada. Regd. No. H 543 ★★★ Telephone: 4343

122/25

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

చందా రేట్లు

	పోస్టు ద్వారా రు. పై.	పోస్టుద్వారా రు. పై
ఒక మహానికి	3-25	3-75
మూడు మహానాలకు	9-50	11-25
ఆరు మహానాలకు	19-00	22-50
సంవత్సరానికి	38-00	45-00

మన్యుఆర్డర్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

సంపుటి 7 :: సంచిక 62 | విజయవాడ, సెప్టెంబర్ 1, 1966 గురువారం | 6 పేజీలు :: 10 పైసలు

"వివాహాలు విద్యానాశాయ"

న్యూఢిల్లీ, ఆగస్టు 31 — వివాహం చేసుకోవడంవల్ల చాలామంది ఆడపిల్లలు సెకండరీస్కూలు దశలోనే తమ విద్యకు స్వస్తిచెప్పవలసి వస్తున్నదని ప్రపంచ విజ్ఞానసమితి 124 దేశాలలో జరిపిన సర్వే ద్వారా స్పష్టమైనది. కుటుంబంలో ఆర్థిక చిక్కులు ఏర్పడినా, ముందుగా దెబ్బతినేది ఆడపిల్ల చదువేనని ఈ పరిశీలనలో తేలింది.

'దేశంలో కల్లోలాన్ని రేకెత్తించడానికి ప్రయత్నించడం నిరర్థకం'

ప్రజా సమస్యల పరిష్కారానికై అది ఎన్నటికీ మార్గం కారాదని రాష్ట్రపతి హెచ్చరిక

కలకత్తా, ఆగస్టు 31 — ఉద్రేకాలకు లోనై హింసాత్మక చర్యలకు దిగడంవల్ల పరిస్థితులు చక్కబడవని. కనుక అహింసాయుత, ప్రజాస్వామిక మార్గాల ననుసరించి దేశంలోని పరిస్థితులను మెరుగుపరచడానికి ప్రజలందరు కృషిచేయాలని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నే డిక్కడ ఉద్బోధించారు.

కలకత్తా యూనివర్సిటీ ఇన్‌స్టిట్యూట్ వజ్రోత్సవాలను ప్రారంభిస్తూ రాష్ట్రపతి పై విధంగా అన్నారు.

కొన్ని ప్రయోజనాల దృష్టిలోవుంచుకు కొన్ని వర్గాల ప్రజలు తమ వ్యక్తిగత ప్రయోజనాలను సాధించుకునే నిమిత్తం యువక విద్యార్థులను, పాఠశాల విద్యార్థులను రాజకీయోద్యమాలలోకి లాగుతున్నారని, వారి ఆదేశాలమేరకు విద్యార్థులు ప్రదర్శనలను జరిపే నిమిత్తం వీధులలో సంచరించడంవల్ల రాష్ట్రపతి తీవ్ర ఆందోళనను వెలిబుచ్చారు.

తన విధమైన చర్యలను ప్రోత్సహించడం ప్రజలకేకాక, యావత్తు దేశానికే అనిష్టకరమైన విషయమని ఆయన పేర్కొన్నారు.

కొన్ని కొన్ని విషయాలలో ప్రజల కోర్కెలు కూడా న్యాయసమ్మతమైనవని రాష్ట్రపతి అంగీకరించారు. అయితే ఆ కోర్కెల సాధనకు హింసాత్మకమైన చర్యలకు ప్రజలు తలపడడం దేశ గౌరవ ప్రతిష్ఠలకు భంగకరమని డాక్టర్ రాధాకృష్ణన్ హెచ్చరించారు.

"ప్రస్తుతం మనం సాధించిన అభివృద్ధిని చూసుకొని సంతృప్తిపడినట్లయితే, ఇక పురోభివృద్ధిని సాధించడం సాధ్యపడదు. మనకు అసంతృప్తి వున్నప్పుడే వాస్తవమైన అభివృద్ధిని సాధించగలం" అని రాష్ట్రపతి పేర్కొన్నారు.

దేశ పురోభివృద్ధి సాధనకు ప్రజాస్వామిక మార్గాన్ని అంటిపెట్టుకొని వుండాలని ఆయన ఉద్బోధించారు. అహింసాయుత విధానాన్ని అవలంబించినందుకు మహాత్మాగాంధీకి రాష్ట్రపతి జోహారు అర్పించారు.

సత్యం, స్వచ్ఛత, ధైర్యస్థయిర్యాలు ప్రజలను సన్మార్గంలో నడిపించగలవని రాధాకృష్ణన్ అన్నారు.

రాష్ట్రపతి ఇంకా ఇలా అన్నారు :— "మనదేశం సాధించిన అభివృద్ధిని గురించి తెలుసుకొనగోరే వక్తంలో సాధారణ ప్రజలు ఏ విధంగా జీవిస్తున్నారో కూడా పరిగణన తీసుకోవాలి. పేదరికం నిర్మూలించి ప్రజల జీవనప్రమాణాలను పెంచడానికి ప్రభుత్వం దీక్షకంకణం వహించింది. దేశాభివృద్ధికి సంబంధించి అందరూ కలిసికట్టుగా కృషిచేయాలి. మనదేశాన్ని మనం ప్రేమించదగే గానుండా ప్రేమించబడేటట్టు చేయాలి బలహీన వర్గాల పరిస్థితులను చక్కబరచడానికి మన రాజ్యాంగంలో తగు సౌకర్యాలను కల్పించడం జరిగింది. కావున ప్రజలంతా ప్రజాస్వామిక పద్ధతిని విడనాడకుండా దేశాభివృద్ధికి కృషిచేయాలి."



మొదటికే మోసం

శ్రీయుతులు వి. బి. రాజు, జె. వి. నరసింగరావుగార్ల పి. పి. పి. సభ్యత్వం రద్దుకావడానికి విస్పష్టమైన అనర్హతా లున్నట్టు తెలుస్తున్నది

రాజకీయాలకోసం విద్యార్థులను వినియోగించడంపట్ల రాధాకృష్ణన్ ఆవేదన

లోకంతీరు

"మనమంతా మంత్రి పదవులు కావాలి బాబోయ్ అని మొత్తుకుంటుంటే, ఈ మహారాష్ట్ర మంత్రులు రాజీనామా ఇచ్చేశారట బేమిటోయ్!"

"లాల్‌డింగా స్థాపించిన మిజో ప్రభుత్వాన్ని మేము గుర్తించలేదు"

— లోకసభలో ఉపమంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 31 — తాను తాత్కాలిక ప్రభుత్వాన్ని నెలకొల్పినట్టు మిజో నేషనల్ ఫ్రంట్ అధ్యక్షుడు శ్రీ లాల్‌డింగా వాదించడం ప్రభుత్వానికి తెలుసునని నేడు లోకసభలో దేశీయ వ్యవహారాల ఉపమంత్రి శ్రీ వి. సి. శుక్లా చెప్పారు.

తూర్పు పాకిస్తాన్‌లో ఎక్కడో తాత్కాలిక ప్రభుత్వ స్థాపనచేసి, అక్కడి నుంచి తిరుగుబాటును నడపడంలో శ్రీ లాల్‌డింగా కృతకృత్యుడైన విషయం నిజమేనా? అని, ఈ విషయాన్ని పాకిస్తాన్ ప్రభుత్వం దృష్టికి సోవియెట్ ప్రధాని దృష్టికి తీసికొని వచ్చారా? అని శ్రీ హేమ్‌దాసువా ప్రశ్నించారు.

శ్రీ శుక్లా బదులుచెబుతూ, తాను తాత్కాలిక ప్రభుత్వాన్ని నెలకొల్పినట్టు శ్రీ లాల్‌డింగా చెప్పుకొంటున్న మాట నిజమేనని, కాని తాము దాన్ని గుర్తించబోవడంలేనని శ్రీ లాల్‌డింగా తన కార్యకలాపాలను మిజో జిల్లాలో మాత్రమే సాగించగలిగారని తెలిపారు.

అంతట శ్రీ హేమ్‌దాసువా మంత్రికి అడ్డుతగులుతూ, లాల్‌డింగా చర్యను ప్రభుత్వం గుర్తించిందా? అని తాను ప్రశ్నించలేదన్నారు.

శ్రీ లాల్‌డింగా పల్లెలు, కుగ్రామాలను పోలీసులు భయభ్రాంతులను చేసి, వారు తలదాచుకున్న ఒక గృహం నుంచి తరిమివేసినట్టు డాక్టర్ స్వెల్ ఆలోచించారు.

డాక్టర్ స్వెల్ ఇంకా ఇలా అన్నారు :

"ఈ విధమైన ప్రవర్తనవల్లనే మనపట్టి మిజో కార్యకర్తలు ద్వేషంగా మారారు మన ప్రభుత్వం కొన్ని పట్టణాలలోనే పని చేస్తూవుంటే, మొత్తం మిజో హిల్స్ ప్రాంతం మిజో నేషనల్ ఫ్రంట్ ఆధీనంలోనే వుండిపోయింది."

శ్రీ శుక్లా బదులుచెబుతూ, ఈ విధమైన సూచనకు ఆమోదయోగ్యమైనవి కానన్నారు. [illegible] సమాధానమిస్తూ, మిజో విద్రోహుల గ్రామాల నుంచి బలవంతంగా ధనాన్ని వసూలు చేస్తున్న విషయం ప్రభుత్వానికి తెలుసునని, అట్టి అకృత్యాలను అరికట్టడానికి భద్రతాదళాల చర్యలను గైకొంటున్నవని, పౌరపరిపాలన కొనసాగుతున్నదని, శాంతి భద్రతల పునరుద్ధరణ జరిగిన వెంటనే అట్టి దుష్కార్యాలు పూర్తిగా సమసిపోగలవని తెలిపారు.

కాశ్మీర్ ముఖ్యమంత్రిపై బాంబు విసరిన కేసు

ఇండియా ఆరోపణకు పాక్ తిరస్కృతి

న్యూఢిల్లీ, ఆగస్టు 31 — కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ సాదిక్‌పై బాంబు విసరడానికి చేసిన కుట్రలో పాకిస్తాన్ అధికారికి కూడా పాత్ర వున్నదని ఇండియాచేసిన ఆరోపణను కరాచీ త్రోసిపుచ్చింది.

ఈ కేసుపై ఇప్పుడు శ్రీనగర్‌లో విచారణ జరుగుతున్నది.

పాకిస్తాన్ ఇండియాకు అందజేసిన పత్రంలో, పాకిస్తాన్‌పై ఢిల్లీ నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నట్టు పేర్కొనడం జరిగినది.

నిత్యావసర వస్తువుల సవరణ బిల్లు — లోకసభ ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 31 — కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ప్రవేశపెట్టిన నిత్యావసర వస్తువులు (సవరణ) బిల్లును నేడు లోకసభ 166-13 ఓట్లతో ఆమోదించినది

ఇంతకు పూర్వం శ్రీ సుబ్రహ్మణ్యం "లాంఛనంగా సవరణమ" ప్రతిపాదించారు. వస్తువుల స్వాధీనానికి సంబంధించిన నిబంధన ఉత్పత్తిదారులకు వర్తించదనే వివరణ ఈ నిబంధనలో వున్నది.

లోకసభ చర్చసందర్భంలో ఈ అంశాన్నిఅన్ని పక్షాలవారు ప్రస్తావించారు. అందుచేత ఆ సవరణను చివరి క్షణంలో శ్రీ సుబ్రహ్మణ్యం లాంఛనంగా ప్రతిపాదించారు.

'స్టేట్స్‌మన్' పత్రికపై హక్కుల తీర్మానం

— లోకసభచే కమిటీకి సమర్పణ

న్యూఢిల్లీ, ఆగస్టు 31 — ఢిల్లీ దినపత్రిక "స్టేట్స్‌మన్"పై సభాహక్కుల ఉల్లంఘన తీర్మానాన్ని నేడు లోకసభ హక్కుల సంఘానికి నివేదించినది

శ్రీ హెచ్. వి. కామత్ ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు.

శ్రీ కామత్ మాట్లాడుతూ స్టేట్స్‌మన్ సంపాదకీయం నుంచి కొన్ని భాగాలను చదివారు. ఒక వార్తకు సంబంధించిన వాస్తవాన్ని శ్రీ నందా మరుగుపరచారని, విశదం చెప్పలేదని పేర్కొన్నది. సత్యానికి అపకీర్తి కలిగించే విధంగా ఆ వ్యాసం ప్రచురితమైనదని. అందుచేత సభాహక్కులను ఉల్లంఘించడం జరిగినదని ఆయన వివరించారు.

అతివాద కమ్యూనిస్టుల విధ్వంసకర కార్యకలాపాలకు సంబంధించిన వార్తపై ఈ వివాదం వచ్చినది.

ఈ వార్త కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ద్వారా తెలియనదని ఆ పత్రిక ప్రచురించినది. అయితే తన మంత్రిత్వ శాఖ ఈ వార్తను తెలియజేయలేదని శ్రీ నందా లోకసభలో ప్రకటించారు.

ఈ తీర్మానాన్ని ఓటింగుకు పెట్టగా 25 మంది కంటె హెచ్చుమంది దానికి అనుకూలంగా ఓటు చేశారు.

శ్రీ నందా పేర ప్రత్యాయుక్త కలవారని అదేవిధంగా స్టేట్స్‌మన్ పత్రిక అని, ఈ వివాదంలో వాస్తవం బయటపడడంలేదని శ్రీ కామత్ అన్నారు.

వాస్తవం తెలుసుకొనే హక్కు పార్లమెంటుకు వున్నదని అన్నారు.

రాజ్యసభలో శ్రీ జాకిర్ హుస్సేన్ ప్రకటన

అతివాద కమ్యూనిస్టులను గురించి వచ్చిన వార్తల విషయం తాను కేంద్ర హోమ్ మంత్రిత్వ శాఖ నుంచి వివరాలు పొందగలనని, ఆ వార్త పుట్టుపూర్వోత్తరాలపై సంతృప్తికరమైన దర్యాప్తు జరిపేందుకు చర్యలు గైకొనగలనని రాజ్యసభలో చైర్మన్ డాక్టర్ జాకిర్‌హుస్సేన్ నేడు తెలిపారు.

శ్రీ భూపేష్‌గుప్తా ఈ అంశాన్ని నేడు తిరిగి ప్రస్తావించారు.

ప్రభుత్వం, కమ్యూనిస్టు పార్టీలమధ్య ఈ వివాదం రావడంతో కేంద్ర న్యాయశాఖ మంత్రి గాక, నిష్పక్షపాతమైన వ్యక్తి దర్యాప్తు జరపాలని శ్రీ [illegible] కోరారు.

మాజీ ఆటర్నీ జనరల్ శ్రీ ఎం. సి. సెతల్వాడ్ ఈ విషయం దర్యాప్తు చేయాలని ఆయన అన్నారు. (యు. ఎన్. ఐ.)

మలేసియాతో తిరిగి పాకిస్తాన్ దౌత్య సంబంధాలు

కరాచీ, ఆగస్టు 31 — పాకిస్తాన్, మలేసియాలు కొంద రోజులలోనె దౌత్య సంబంధాలను తిరిగి నెలకొల్పుకొనగలవని భావిస్తున్నారు.

ఈ రెండు దేశాల మధ్య పరిమాసాలక్రితం దౌత్యసంబంధాలు విచ్ఛిన్నమైనాయి.

కామన్వెల్త్‌లోని ఈ రెండు ముస్లిం దేశాలు తిరిగి దౌత్య సంబంధాలు ఏర్పరచుకొనేటట్టు చూడడానికి ఇరాన్ విదేశాంగ మంత్రి అర్సాన్ అరాం చేసిన ప్రయత్నాలు ఫలవంతమైనాయని ఇక్కడ దౌత్య వర్గాలు తెలియజేశాయి.

లండన్, ఆగస్టు 31 — రొడీషియా పరిస్థితిని ఐక్యరాజ్యసమితికి వివరిస్తే ఉద్రేకంలేదని విన్న బ్రిటిష్ ప్రధాని విల్సన్ ప్రకటించారు.

గస్తీదళంపై మిజో విద్రోహుల కాల్పులు

షిల్లాంగ్, ఆగస్టు 31 — బిజోర్ 45 మైళ్ళదూరంలో మొన్న ఆదివారంనాడు మిజో విద్రోహులు గస్తీదళంపై కాల్పులు జరిపారు.

మిజో విద్రోహులు ఆటోమాటిక్ ఆయుధాలను, చేతి బాంబులను వినియోగించారని, 200 రౌండ్లు ప్రేల్చారని అధికారవర్గం వారు అన్నారు.

ఈ సంఘర్షణ 45 నిమిషాలసేపు కొనసాగినది. తరువాత మిజో విద్రోహులు దట్టమైన అడవిలోకి పలాయనం చిత్తగించారు.

గస్తీదళంలోని ముగ్గురికి స్వల్ప గాయాలు తగిలినవి.

న్యూయార్క్, ఆగస్టు 31 — వచ్చే సంవత్సరం ఏప్రిల్ నిన్న అమెరికన్ బ్యాంకు ప్రణాళికను ప్రకటించింది.

మహారాష్ట్ర అసెంబ్లీలో గలభా కారణంగా 21 మంది సస్పెన్షన్

నాగపూర్, ఆగస్టు 31 — 25 నిమిషాలసేపు సమావేశంఅయిన తరువాత మహారాష్ట్ర శాసనసభ నేడు వాయిదా పడినది.

ప్రతిపక్షంవారి అడ్డుపనివాళ్ళమధ్య స్పీకర్ శ్రీ టి. ఎస్. భర్దే సభను వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు.

స్పీకర్ ఉత్తర్వును ధిక్కరించినందుకు సంయుక్త మహారాష్ట్రసమితి, సంయుక్త సోషలిస్టు పార్టీకిచెందిన 21 మంది సభ్యులను వచ్చే శుక్రవారంవరకు సస్పెండ్ చేశారు.

మంత్రి ప్రకటనకు శ్రీ ఖేర్ ఖండన

బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ పి. జి. ఖేర్ నేడొక ప్రకటన చేస్తూ మహారాష్ట్ర విద్యాశాఖ ఉపమంత్రి డాక్టర్ కైలాస్ తాను రాజీనామా చేయగలనని చెప్పలేదనే వార్తను ఖండించారు.

డాక్టర్ కైలాస్ ప్రకటన తనకు విస్మయం కలుగజేసినదని, మొన్న 27వ తేదీన శ్రీ కైలాస్ తాను అమరావతినుంచి బొంబాయివచ్చి రాజీనామా చేయగలనని తనతో టెలిఫోన్‌లో చెప్పారని శ్రీ పి. జి. ఖేర్ అన్నారు.

తన రాజీనామా పత్రాన్ని 28వ తేదీన అందజేయగలనని ఆయన బొంబాయిలోని తన నివాసంనుంచి టెలిఫోన్‌చేసి చెప్పినట్టు శ్రీ ఖేర్ అన్నారు.

డాక్టర్ కైలాస్ వాగ్దానభంగం చేశారని ఆయన విమర్శించారు.

కేంద్రప్రభుత్వం ఆహార, వ్యవసాయ శాఖ సహాయమంత్రి శ్రీ పి. గోవింద మీనన్ ఆగస్టు 30 వ తేదీన మాట్లాడుతూ, వ్యవసాయ సమస్యలను వాస్తవ దృష్టితో పరిశీలించితగు పరిష్కారాలు రూపొందించడం ద్వారా అధిక ఉత్పత్తి సాధనలో వ్యవసాయ దారులకు ప్రోత్సాహమివ్వాలని పంజాబ్ విశ్వవిద్యాలయం పిలుపునిచ్చినట్టు బెంగుళూరు వార్త.

ప్రధానిని గురించి అసభ్యంగా చిత్రించిన పోస్టరు

హోంశాఖ విచారణ జరపాలని రాజ్యసభలో సభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 31 — రాజధానిలోని వివిధ ప్రాంతాలలో గోడలపై అంటించిన "అశ్లీలం, అసభ్యం"గా వున్న పోస్టరు విషయమై రాజ్యసభలో అన్ని పార్టీల సభ్యులు నేడు ఆగ్రహావేశాలను వెలిబుచ్చారు.

విన్న గోడలపై అంటించిన రాజకీయ పోస్టరులు బాధ్యులైనవారిని గురించి సమగ్రమైన విచారణ జరిపించాలని హోమ్ మంత్రిత్వశాఖను సభ్యులందరు ఏకగ్రీవంగా విజ్ఞప్తి చేశారు.

ప్రశ్నోత్తర సమయం నిమ్మట కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎమ్. పి. భార్గవా, ప్రధానిని గురించి అసభ్యంగా చిత్రించిన పోస్టరు ప్రసక్తిని సభలో లేవనెత్తారు. ప్రధానిని గురించి అసభ్యంగా చిత్రించి, ఆ పోస్టరును బహిరంగస్థలాలలోఅంటించినందుకు బాధ్యులైనవారిని పంపాలని విజ్ఞప్తి చేశారు.

కేంద్ర నేరపరిశోధక శాఖ వెంటనే దర్యాప్తుజరపాలని శ్రీ భార్గవ కోరారు.

కమ్యూనిస్టు పార్టీ పంజాబ్, రాజస్థాన్ రాష్ట్ర మండలులు ఈ పోస్టరు జారీచేసినట్టు ఆ పోస్టర్లపై ఉదహరించబడివుంది.

"ఐదవ ఉక్కు ఫ్యాక్టరీ భవితవ్యం ఏమిటి?"

ప్రధానికి తెన్నేటి విశ్వనాథం లేఖ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 31 — "అయిదవ ఉక్కుఫ్యాక్టరీభవితవ్యంఏమిటి?" అని ప్రధానిని ప్రశ్నిస్తూ అయిదవ ఉక్కు ఫ్యాక్టరీ సాధనకై ఏర్పడిన అఖిలపక్ష కార్యాచరణ సమితి అధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రధానికి ఒక లేఖ వ్రాశారు.

నాలుగవ ప్రణాళిక ముసాయిదా పత్రంలో అయిదవ ఉక్కుఫ్యాక్టరీని గురించి ఏవిధమైన ప్రస్తావన లేకపోవడం గురించి శ్రీ విశ్వనాథం ఆక్షేపాన్ని ప్రకటించారు.

"నిపుణుల నివేదికలో నిపుణులు చేసిన సూచనలను అంగీకరించడానికి కేంద్ర ప్రభుత్వం ఎందుకింత కాలయాపనచేస్తున్నదని?" అని శ్రీ విశ్వనాథం ఆ లేఖలో ప్రశ్నించారు.

"నాలుగవ ప్రణాళిక స్వరూపంలో కోత లేకపోతే, అయిదవ ఉక్కుఫ్యాక్టరీని తగ్గించవలసిన అవసరం ఎందుకు కలిగింది?" అని ఆయన ప్రధానిని సూటిగా ప్రశ్నించారు.

ప్రధాని ఇందిరాగాంధి అలహాబాద్ రాక

అలహాబాద్, ఆగస్టు 31 — ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అక్కడ సెప్టెంబర్ 16వ తేదీన ఇక్కడికి వచ్చి రెండు రోజులు వుంటారు.

ప్రస్తుత కార్యక్రమం ప్రకారం గ్రామ ప్రాంతాలలో రెండు బోట్ జరగరంలో ఆ బోట జరగనున్న బహిరంగ సభలో అమె ప్రసంగిస్తారు.

మైసూరు కాంగ్రెసులో విభేదాలు

కామరాజ్ రాజీనామాచనకు ప్రత్యర్థివర్గం తిరస్కృతి

బెంగుళూరు, ఆగస్టు 31 — మైసూరు ప్రదేశ్ కాంగ్రెసు అధికారవర్గంతో రాజీపడవలసినదిగా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ చేసిన సూచనను ప్రత్యర్థివర్గంవారు తిరస్కరించారు.

ప్రత్యర్థివర్గం నాయకులు శ్రీ గౌడ పత్రికల వారితో మాట్లాడుతూ వలుగురు తమ వర్గం నాయకులు మొన్న 19 వ తేదీన శ్రీ కామరాజ్‌ను ఢిల్లీలో కలుసుకొన్నప్పుడు కాంగ్రెసు అధ్యక్షులు ఈ సూచన చేశారని శ్రీ గౌడ తెలిపారు.

ఇటీవల ప్రదేశ్ కాంగ్రెసు ఎలెక్షన్ కమిటీకి జరిగిన ఎన్నికలు అక్రమంగా నిర్వహించారని, వాటిని రద్దుచేయాలని వారు శ్రీ కామరాజ్‌ను కోరారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీని కూడా ప్రత్యర్థివర్గం నాయకులు కలుసుకొన్నారు. (యు. ఎన్. ఐ.)

నాగార్జునసాగర్ ప్రాజెక్టు సత్వరనిర్మాణం

రాజ్యసభలో ఆంధ్ర, కేరళ సభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 31 — నాగార్జున సాగర్ ప్రాజెక్టును త్వరితగతిని పూర్తిచేయాలని ఆంధ్ర, కేరళ సభ్యులు నేడు రాజ్యసభలో విజ్ఞప్తిచేయగా, మహారాష్ట్ర సభ్యులొకరు ఆ ప్రాజెక్టును మరింతగా విస్తరించవలసినదిగా కోరారు.

సింగపూరు ప్రధాని

సింగపూరు, ఆగస్టు 31 — సింగపూర్ ప్రధాని శ్రీ లీకువాన్‌యూ ఇండియాలో మూడు రోజులపాటు పర్యటన జరిపే నిమిత్తం సెప్టెంబర్ ఒకటవ తేదీన ఇక్కడినుంచి ఢిల్లీ వెళ్ళనున్నారు.

సింగపూర్ ప్రధాని వెంట విదేశాంగ మంత్రి శ్రీ ఎస్. రాజరత్నంకూడా వుంటారు. శ్రీ లీ ఇండియా పర్యటన తర్వాత కామన్వెల్త్ ప్రధానుల సమావేశంలో పాల్గొనడానికి లండన్ వెళతారు.

1966 సెప్టెంబర్ 1 గురువారం
శ్రీ పరాభవనామ సంవత్సరం
విజయవాడ బహుళ పాడ్యమి
పాడ్యమి : ఉ॥ 8.03 పూర్వాభాద్ర : రా॥ 9.19
వర్జ్యం : లేదు

1966 సెప్టెంబర్ 2 శుక్రవారం
శ్రీ పరాభవనామ సంవత్సరం
విజయవాడ బహుళ విదియ
విదియ : సా॥ 10.37 ఉత్తరాభాద్ర : రా॥ 12.19
వర్జ్యం : ఉ॥ 8.07 నుంచి 9.55 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

అమెరికన్ ఆయుధాలు

పాకిస్తాన్‌కు ఆయుధాలు విక్రయించడానికి అమెరికా తిరిగి నిశ్చయించినట్లు ఇటీవల కొన్నాళ్లుగా వార్తలు వెలువడుతున్నాయి. పాకిస్తాన్ విదేశాంగ మంత్రి షరీఫుద్దీన్ పీర్జాదా స్వయంగా ఒక ప్రకటనలో తాము అమెరికా నుంచి ఆయుధాలను డబ్బిచ్చి కొనుగోలు చేశామని, వాటిలో కొన్నిటిని అమెరికా విడుదల చేసిందని, మిగిలిన వాటిని కూడా విడుదల చేయగలదని ఆశిస్తున్నామని వెల్లడించాడు.

ఈ వార్తలు ఇండియాకు సహజంగానే ఆందోళన కలిగించాయి. గత సంవత్సరపు ఇండో-పాక్ సంఘర్షణ సందర్భంలో అమెరికా ఇండియా, పాకిస్తాన్‌లకు ఆయుధసామగ్రి విక్రయం నిలిపివేసింది. ఇండియా అమెరికన్ ఆయుధాలను కోరడం చైనా దురాక్రమణ క్రోధం కలిగించేదే అయినప్పటికీ, పాకిస్తాన్ కూడా అదే కారణం చెప్పి అమెరికన్ ఆయుధాలు సంపాదించుకొని ఇండియాపై ప్రయోగించినట్లు స్పష్టమైనప్పటికీ, అమెరికా ఈ వ్యత్యాసాన్ని గమనించకుండా రెండు దేశాలపట్ల ఒకే వైఖరి అవలంబించింది. ఇది మనకు కష్టం కలిగించినప్పటికీ, పాకిస్తాన్‌కు ఆయుధ సహాయం నిలిపివేయడాన్ని గుడ్డిలో మెల్లగా మనం భావించి, సంతృప్తి వహించాము.

ఇప్పుడు ఈ తటస్థ వైఖరిని కూడా విడనాడి అమెరికా పాకిస్తాన్‌కు తిరిగి ఆయుధ సహాయం చేయబోతున్నదని వచ్చిన వార్తలు మనకు ఆందోళనకరం కావడంలో ఆశ్చర్యంలేదు. పైగా పాక్ విదేశాంగమంత్రి చేసిన ప్రకటన కూడా ఆ వార్తలను ధ్రువపరచింది. కనుకనే, ఈ విషయమై అమెరికా వైఖరి గురించి మనం స్పష్టంగా తెలుసుకోగోరడం జరిగింది.

దీనికి అమెరికన్ సహాయ విదేశాంగ మంత్రి నిర్ద్వంద్వంగా సమాధానమిచ్చారు. ఉభయ దేశాలకు ఆయుధాలివ్వరాదనే తమ వైఖరిలో మార్పులేదని ఆయన స్పష్టం చేశారు. దీనితో పాక్ విదేశాంగమంత్రి చేసిన ప్రకటన అసత్య ప్రకటన అని తేలిపోతున్నది. అమెరికాను ఏదో విధంగా వొత్తిడి పెట్టడం, అది అంగీకరించకపోతే చైనా నుంచి ఇతోధికంగా ఆయుధాలు సంపాదించుకోగలనని బెదరించడం పాకిస్తాన్ భావమేమో తెలియదు.

అమెరికా అధికారికంగా చేసిన ప్రకటన మనకు సంతృప్తి కలిగించగల మాట నిజమే. కాని, ఇంతటితోనే అమెరికా కర్తవ్యం ఆగిపోవడంలేదు. పాకిస్తాన్ ఏదోవిధంగా ఆయుధాలు సంపాదించుకోనడానికి ప్రయత్నిస్తున్నది. ఈ ప్రయత్నంలో దానికి అమెరికా మిత్రదేశాలే తోడ్పడుతున్నాయి. కెనడాలో తయారైన సేబర్ జెట్ విమానాలు స్విట్జర్లాండ్, జర్మనీకి, అక్కడి నుంచి ఇరాన్‌కు, అక్కడి నుంచి పాకిస్తాన్‌కు చేరుకున్నాయి. కేవలం మరమ్మతులకోసమే వాటిని పాకిస్తాన్‌కు పంపించినట్లు ఇరాన్, స్విట్జర్లాండ్, జర్మనీలు చెబుతున్నవనుకోండి. అయినా, మొన్న "వాషింగ్టన్ పోస్టు" పత్రిక కథనం ప్రకారం ఆ విమానాలను ఇరాన్ పాకిస్తాన్‌కు శాశ్వతంగా ఇచ్చివేసినట్లే తెలియవస్తున్నది. ఈ విధంగా ఈ విషయమై విరుద్ధ వార్తలు వస్తున్నప్పటికి మొత్తంపై పాకిస్తాన్‌కు అదనంగా సేబర్ జెట్‌లు లభించినట్లు ధ్రువపడుతున్నది.

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య ఉద్రిక్తతను తగ్గించడమే అమెరికా ఆశయమైతే, తాను పాకిస్తాన్‌కు ఆయుధ సహాయాన్ని నిలిపివేయడమే కాదు; తన మిత్రదేశాలు కూడా నిలిపివేసేట్టు చూడడం ధర్మం. పాకిస్తాన్ చైనాతో నెరపుతున్న మైత్రి దృష్ట్యా దానినుంచి ఆయుధాలు సేకరిస్తున్న దృష్ట్యా అమెరికా ఇట్టిచర్య గైకొనడం అవసరం. ఇండియాతో మరొకసారి పోరాటానికి పాకిస్తాన్ ఆయత్తపడుతున్న సూచనలు కానవస్తున్నాయి. అమెరికా వైఖరి దాని దుందుడుకు తనానికి దోహదం చేసేదిగా వుండరాదు.

ప్రాంతీయ అసమానత్వం

యావద్భారత జాతి ఒక్కటే. కొందరు ఆంధ్రప్రదేశ్‌లో వుండవచ్చు. మరి కొందరు ఉత్తర ప్రదేశ్‌లో నివసించవచ్చు. వేరొక కొందరిది మధ్యప్రదేశ్ కావచ్చు. అయినా, ఈ రాష్ట్రాలన్ని ఒకే శరీరంలోని వివిధాంగాల వంటివి. వివిధాంగాలకు రక్తం సరిగా—సమానంగా—ప్రవహించినప్పుడే అవి సక్రమంగా తమ విధులను నిర్వహించగలుగుతాయి. అవిచ్ఛిన్నత చెందినప్పుడే తమకు మూలాధారమైన మొత్తం శరీరానికి అవి పుష్టిని చేకూర్చగలవు.

అందువల్లనే, కేంద్రానికి మూలధారాలైన రాష్ట్రాలన్ని సమానంగా అభివృద్ధి చెందడం తమ లక్ష్యమని కేంద్ర నాయకులు తరచుగా ధర్మవన్నాలు పల్లిస్తూ వుంటారు. కాని, క్రియలో మాత్రం శుష్కప్రియాలు, శూన్యహస్తాలుగానే వున్నది. ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్‌నే తీసుకుందాము. మనకు ఖనిజ సంపత్తికి కొదవలేదు. జలాధారాలకు కొరతలేదు. వీటిని సద్వినియోగం చేస్తే, ఆంధ్రప్రదేశ్ భారతదేశ పారిశ్రామిక చిత్రపటంలో ప్రముఖస్థానాన్ని ఆక్రమించగలదు. కాని, ఈ సహజసంపద ఇంతవరకు సద్వినియోగం కానేలేదు. అందువల్ల, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికంగా ఇంకా వెనుకబడిన రాష్ట్రం కిందనే లెక్క.

ఆంధ్రలో పరిశ్రమలు నెలకొల్పాలనే సత్సంకల్పం కేంద్రానికి కలగడమే కష్టం. ఏదైనా పరిశ్రమను నెలకొల్పాలనే ప్రతిపాదన వస్తే, దానికి అనేక అభ్యంతరాలు వస్తాయి. పెక్కు రాష్ట్రాలు పోటీకి వస్తాయి. చివరికి ఏదోరాష్ట్రం దాన్ని తన్నుకుపోతుంది. ఏదైనా పరిశ్రమను ఆంధ్రలో స్థాపించాలనే సంకల్పం కేంద్రంలో కొందరికి కలిగినా, ధనాభావం అడ్డు రానేవస్తుంది.

చతుర్థ ప్రణాళికలో రాష్ట్రాలలో ప్రభుత్వ రంగంలో స్థాపించదలచిన పరిశ్రమలకు కేంద్రం 976 కోట్ల రూపాయలను పెట్టుబడి పెట్టనున్నది. ఇది ముదావహమే. ఇందులో ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన మొత్తమెంతో తెలియదు. కాని, ఈ సందర్భంలో కేంద్రం ఒక విషయాన్ని గుర్తించాలి. ప్రభుత్వ రంగంలోని పరిశ్రమలు ఎక్కువగా బీహార్, బొంబాయి, మైసూరు, మద్రాసులవంటి రాష్ట్రాలలో వున్నాయి. దేశంలోని పెద్ద రాష్ట్రాలలో ఒకటైన ఆంధ్రప్రదేశ్‌కు మాత్రం ఈ విషయంలో ఇంతవరకు న్యాయం జరుగలేదు. ఇక్కడ కేంద్ర ప్రభుత్వ పరిశ్రమలు రెండు, మూడు మినహాయిస్తే లేవు. అందువల్ల, కనీసం చతుర్థ ప్రణాళికలో నైనా ఈ లోపాన్ని తీర్చడానికి కేంద్రం ప్రయత్నించాలి.

పోతే, ఈ సందర్భంలోనే కేంద్రం మరొక విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. అయిదవ ఉక్కు కర్మాగారానికి చతుర్థ ప్రణాళికలో 65 కోట్లు కేటాయించడం జరిగిందిగాని, ఆ కర్మాగారం ఎక్కడ నిర్మించబడుతుందో పేర్కొనలేదు. ఈ ముసుగులో గుడ్డులాట దేనికి? ఆంగ్లో-అమెరికన్ నిపుణుల బృందం సిఫారసు చేసిన విశాఖపట్టణాన్ని ఎందుకు పేర్కొనలేదు? ఇది కావాలని ఆంధ్రకు అన్యాయం చేయడంకాదా? ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం అన్నివిధాల అనుకూలమైన — అర్హమైన — విశాఖపట్నంలో ఉక్కు-ఫ్యాక్టరీని పెట్టడానికి ఇంకెగా మీన మేషాలు లెక్కపెట్టడం దేనికి?

కేంద్ర నాయకత్వంలో పంతులకు కొరరాదాలు

ఇప్పుడు ఢిల్లీలో అధికారంకోసం పోరాటం సాగుతున్నది. ఇందువల్ల, దేశంలో పరిస్థితి దుర్బలమౌతుండగా, మన బాహ్య శత్రువులు తత్తులు మారుతుంటున్నారు. పోతే, మన మిత్రులని చెప్పుకునే పెద్దమనుషులు ఈ శత్రువులతో రాజీపడాలని మనకు సలహా లిస్తున్నారు. జనరల్ ఎన్నికలకు ఎత్తుగడలవల్లనేమి, విదేశ సహాయం, చతుర్థ ప్రణాళికలను గురించి దేశంలో అతిగా చర్చలు జరుగుతూ వుండడంవల్లనేమి ఒక విధమైన గందరగోళం ఏర్పడింది. ఈ గందరగోళంలో వచ్చే అక్టోబర్‌లో ఢిల్లీలో జరిగే అఖిల రాష్ట్రీయ సమావేశం ప్రాధాన్యాన్ని ఎవ్వరు గుర్తించడంలేదు.

ఈ అధికారంకోసం పోరాటంలో శ్రీమతి ఇందిరా గాంధీ, శ్రీ కామరాజ్ ప్రధాన వ్యక్తులు. మొరార్జీదేశాయ్, చవన్‌లు అవకాశంకోసం ఎదురు చూస్తున్నారు. ఈ పోరాటాన్ని కామరాజ్‌గాని, ఇందిరగాని రెచ్చగొట్టలేదు. వారిద్దరు అదుపులో లేని పరిస్థితులే ఈ పోరాటానికి దారితీశాయి. ఉద్దేశ్యపూర్వకంగాగాని, అనుద్దేశ్య పూర్వకంగాగాని వీరిద్దరు ఈ పోరాటంలో చిక్కుకున్నారు. మిగిలిన శత్రులు ఏదో ఒక వైపు చేరాయి.

కామరాజ్ రాజకీయ విజ్ఞత

శాశ్వత ప్రధాన మంత్రి ఎన్నిక సమస్య జనరల్ ఎన్నికల తర్వాతవరకు అలాగే వుండుండన్న వుద్దేశ్యంతో శ్రీ మొరార్జీ దేశాయ్‌కి వ్యతిరేకంగా శ్రీమతి ఇందిర అభ్యర్థిత్వాన్ని బలపరచవలసిందిగా అప్పట్లో శ్రీ కామరాజ్ అనేక రకాల శక్తులను ప్రోత్సహించారు. ఆ తరువాత జరిగిన సంఘటనలు కామరాజ్ రాజకీయ విజ్ఞతను మరొకసారి ధ్రువీకరించాయి.

అయితే, తన కొత్త పాత్రను శ్రీమతి ఇందిరా గాంధీ ఆ దృష్టితో అంచనా వేయలేదు. ఆమెను తీవ్రంగా ఎన్నుకున్నారు. ఆ దృష్టితోనే ఆమె తన పదవిని వరిగణిస్తున్నది. శ్రీమతి గాంధీకి తన తండ్రికివున్న సామర్థ్యంగాని, విజ్ఞతగాని లేవు. అయితే, తనతండ్రికాకీయాంశమనుమెదగ్గరవుండి చూచింది. తన తండ్రి ఉపయోగించిన ఆయుధాలనే ఆమె ఇప్పుడు ఉపయోగిస్తున్నది.

ఇది నాలుగు దృక్కోణాలలో కనిపిస్తున్నది. ప్రధాని పదవిని ఆమె కాంగ్రెసు అధ్యక్షుడికి అతీతంగా, ఆమాటకువస్తే హైకమాండ్‌కు కూడా అతీతంగా వరిగణిస్తున్నది. రెండవది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో తనకు వ్యక్తిగతంగా విశ్వాస పాత్రులుగా వున్నవారిని ఆమె ప్రోత్సహిస్తున్నది. కొందరు ముఖ్యమంత్రులను ఆమె ప్రత్యేకంగా ప్రోత్సహించడం, కొందరువామపక్షవాదులైనయువకులను తన మంత్రివర్గంలోకి తీసుకొనడానికి ఆమె చేస్తున్న ప్రయత్నం ఇందుకు నిదర్శనాలు.

ఇందిర పట్టుదల

మూడవది— రాజకీయరంగంలో విభేదాలు వచ్చినప్పుడు ఆమె పూర్వపు ప్రధాని లిద్దరు ఎలాగయితే తమ మాటను నెగ్గించుకుంటూ వుండేవారో అలాగే ఇప్పుడు తన మాటకూడా నెగ్గాలని ఆమె ఉద్దేశ్యం. ఢిల్లీ కాంగ్రెసుఅధినేత బ్రహ్మప్రకాశ్ తనకు అనుకూలుడుగా లేనందున, శ్రీమతి సుభద్రా జోషి తుంపారి యు.పి. మంచో, పంజాబుమంచో పోటీ చేయవలసివచ్చేటట్టు వున్నది. శ్రీ కామరాజ్ రష్యా వెళ్ళిన సమయంలోని శ్రీమతి జోషి ఇందిరాగాంధి ద్వారా ఢిల్లీ కౌన్సిల్‌లో శ్రీ బ్రహ్మప్రకాశ్ మారిందిని వడుగురు వత్తుల నామినేషనను త్రోసివుచ్చి తన అనుయాయులను నియమించుకున్నది. రష్యానుంచి తిరిగి వచ్చిన శ్రీ కామరాజ్ ఈ విషయంలో ఏమీ చేయలేకపోయారు.

అలాగే యు.పి.లో కూడా గుప్తా, త్రిపాఠి వర్గాలను కలపాలని ఇందిరా గాంధి వుద్దేశ్యం. అందుకు ఉభయులు అంగీకరించారు కూడా. అయితే, ఇది కామరాజ్‌కు నచ్చలేదు. ఎన్నికలు ముగిసేవరకు సుచేత ప్రభుత్వమే వుండాలని ఆయన పట్టుబట్టారు.

పార్లమెంటులోను, ప్రజలలోను తన ప్రభుత్వం ప్రతిష్ఠ పెరగడానికి శ్రీమతి గాంధి కృషిచేస్తున్నదనడం నిర్వివాదం. దీనికి తగినట్టు ఆమె ప్రతి సమస్యను ఇష్టే పరిష్కరించగలదని ఆమె అభిమానులు అనేవరిగా అంటున్నందువల్ల ఆమెకు సహజంగానే ఆత్మ విశ్వాసం అధికమైనది.

అయితే, ఇటీవల లోకసభలోను, రాజ్యసభలోను అనేక హక్కుల తీర్మానాలు వచ్చినందువల్ల ప్రజల దృష్టిలో కేంద్రమంత్రివర్గం విలువ కొంత తగ్గింది. మంత్రివర్గంలోని కనీసం సమిష్టి హితవహులు కొందరి ప్రతిష్ఠ దెబ్బతిన్నదని ప్రధానికి తెలుసు. తన మంత్రివర్గాన్ని పునర్నిర్మించాలని, కొందరు కొత్తవారిని చేర్చుకోవాలని ఆమె ఆలోచిస్తున్నది. అయితే, అలాంటి సమర్థమైన వ్యక్తులు, ప్రధానికి విశ్వాస పాత్రంగా వుండగల వ్యక్తులు లభించడం అరుదు.

ఇక, సుబ్రహ్మణ్యం వ్యవహారం వున్నది. అది చాలా గందరగోళానికి దారితీసింది. శ్రీ సుబ్రహ్మణ్యంను సమర్థించడంద్వారా తాను ఈగందరగోళానికి వ్యవస్థ చేస్తున్నట్టు ప్రధాని భావించింది. అది నిజమేకావచ్చు. అయితే, ఇక్కడ మంత్రికి వున్న బాధ్యత గాలికి వదిలివేయబడింది. "విలువలే రాజ్యం చేస్తే, మూర్ఖులు కూడా పాలించవచ్చు" అని ఇంగ్లీషులో ఒక సూక్తివుంది. ఒక మంత్రి, లేదా ఒక అధికారి తమ స్వబుద్ధితో ఆలోచించి ప్రవర్తించే విధానమైనే అతని మంచిచెడ్డలను ప్రజలు నిర్ణయిస్తారు. ఇప్పటి పరిస్థితులో ఆ ఉత్తరువు జరగడానికి మంత్రి స్వయంగా బాధ్యుడు. అని ఒకవేళ అతని కార్యదర్శి ఉత్తరువు అయినా పార్లమెంటరీ సంప్రదాయం ప్రకారం మంత్రి రాజీనామా చేయాలి.

ప్రధాని చేసిన పొరపాటు

రెండవసారి యుద్ధానికి పాకిస్తాన్ సిద్ధంగా వున్నట్టు కనిపిస్తున్నది. షేక్ అబ్దుల్లాను విడుదల చేయకపోవడం ద్వారా ఇండియా కాశ్మీరంట్ ఒప్పందాన్ని ఉల్లంఘించిందన్న భావాన్ని అది రష్యాకు నచ్చచెప్పగలిగినట్టు తెలుస్తున్నది. శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ షేక్ అబ్దుల్లాతో జరిపిన ఇంటర్వ్యూ విషయంలో శ్రీమతి గాంధి చెప్పిన వంకాయిషిని పాక్ రేడియో హేళనచేసింది. కాశ్మీర్‌నట్ల శ్రీ జయప్రకాశ్ అభిప్రాయాలు అందరికి తెలిసినవే కాబట్టి, ఆయనను సమర్థిస్తున్న శ్రీమతి గాంధికి కాశ్మీర్‌పై తనకుగల అభిప్రాయాలపట్ల తనకే సమ్మకం లేదన్నమాట! అని పాకిస్తాన్ రేడియో వ్యాఖ్య.

వచ్చే అక్టోబర్‌లో జరుగనున్న అఖిలరాజ్యత్రయ సమావేశంలో అఖిలవిధానాన్ని పటిష్ఠం చేయడానికి ఇండియా, యుగోస్లావియా, అరబ్ రిపబ్లిక్‌లకు చక్కనివిలువకాశం. అఖిలరాజ్యాల వలె అదుకోక్కడమే కాదని, అవి తమ వనరులన్నింటిని కలబోసి పరస్పరసహాయంచేసుకోవాలని ఈ సమావేశం ఆ రాజ్యాలకు విజ్ఞప్తి చేయాలి.

ప్రపంచ శాంతికి, శాంతియుత సహజీవనానికి, అలీన విధానానికి చైనా శత్రువని నెహ్రూ, టిటో, ఇందిర ప్రకటించాలి.

పాపెం, కోసిగిన్, బ్రెజ్నెవ్‌లను పీకింగ్ బాగా అవమానపరచున్నది. కాబట్టి ఈ సమావేశం చైనాను విమర్శిస్తే, ఆ వర్గానికి రష్యాకూడా బాగా అందుకోవచ్చు. అలాకాక, మొన్న ఇందిరా గాంధి కయిరో, బెల్‌గ్రేడ్‌లు వెళ్ళినప్పుడు వెలువరిచిన సంయుక్త ప్రకటనవంటిదాన్ని చేయడానికే ఈ సమావేశం జరుగుతుంటే, అది అవసరమే.

ఢిల్లీ డైరీ

—శ్రీ దుర్గాదాస్

పార్లమెంటు సంప్రతింపుల సంఘాలు

శ్రీ గుప్తా, శ్రీ తిదిబ్ చౌధురి ఆరోపణ

న్యూఢిల్లీ, ఆగస్టు 31— ప్రణాళికకు పార్లమెంటు సంప్రతింపుల సంఘంలాంటిది ప్రాయంగా రూపొందడం దృష్ట్యా దాని సమావేశాలకు తాము హాజరు కాలేకపోవడం లేదని రాజ్యసభలో కమ్యూనిస్టు గ్రూపు నాయకుడు శ్రీ భూపేష్ గుప్తా, లోకసభ సభ్యుడు శ్రీ తిదిబ్ కుమార్ చౌధరి (ఆర్. ఎస్. పి.) విన్న ఇక్కడ శ్రీమతి ఇందిరా గాంధికి తెలిపారు.

ప్రణాళికకు సంబంధించిన మౌలిక సమస్యలను పార్లమెంటు సంప్రతింపుల సంఘంతో చర్చించకుండా, ప్రపంచబ్యాంకు, ఇతర అమెరికన్ సహాయ సంస్థలతో సంప్రతించి నిర్ణయించారని, ప్రణాళికా శాఖ మంత్రి శ్రీ అశోకమెహతా పార్లమెంటుకు సమర్పించిన ప్రణాళిక ఆ సంప్రతింపుల ఫలితంగా రూపొందినదేనని వారిరువురూ ప్రధానికి వ్రాసిన లేఖలో తెలిపారు.

స్వకీయ ప్రధాని శ్రీ నెహ్రూ ఈసంఘాలను రూపొందించారని, అయిన అశించిన విధంగా సంప్రతింపులు జరగలేదని పేర్కొన్నారు.

రాష్ట్రాన్ని పాలించగల స్థోమత అయినకు లేదని బక్షీ అభిప్రాయం. ఈ ఇద్దరికీ చాలా కాలంగా వ్యక్తిగత స్పర్థ ఉన్నాయి, అయితే సాదిక్ స్థానంలో బక్షీని ప్రతిష్ఠించే సమస్య లేదని మొన్న పార్లమెంటులో శ్రీ నందా ప్రకటించారనుకోండి.

మొత్తంమీద కాశ్మీర్ రాజకీయ రంగంలో బక్షీ పట్టుకుబడిని ఇప్పటికీ తక్కువ అంచనా వేయడానికి వీలులేదు.

బక్షీ వయస్సు ఇప్పుడు 59 సంవత్సరాలు.

—టి

మాచెర్ల సిమెంటు ఫ్యాక్టరీ కార్మికుల సమ్మె ఎందుకు

యాజమాన్యంతో జరిపిన చర్చల ఫలితంగా

హైదరాబాద్, ఆగస్టు 31—గత 75 రోజులుగా సమ్మెచేస్తున్న మాచెర్ల రామకృష్ణ సిమెంటు ఫ్యాక్టరీ కార్మికులు తమ సమ్మెను విరమించుకొని సోమవారం నుంచి యథాప్రకారంగ్యూటీలో చేరారు. యాజమాన్యులకు, కార్మికులకు ఉభయతారకమైన పరిష్కారం ఏర్పడడంతో ఈ సమ్మెను విరమించడం జరిగింది.

కార్మిక న్యాయస్థానంముందు అపరిష్కృతంగా వున్న వివాదాలతోనూ, అన్ని వివాదాలను గురించి కార్మిక ప్రతినిధులతో చర్చించడానికి యాజమాన్యం అంగీకరించినట్లు రాష్ట్ర ఐ. ఎన్. టి. యు. సి., అధ్యక్షులు శ్రీ జి. సంజీవరెడ్డి నే డిక్కడ తెలియజేశారు.

ఇకముందు పనివారిని తొలగించడం జరగదని కూడా యాజమాన్యం అంగీకరించినట్లు శ్రీ సంజీవరెడ్డి తెలియజేశారు.

ఫ్యాక్టరీ యాజమాన్యానికి, కార్మికులకు మధ్య చర్చలు విజయవాడలో సెప్టెంబరు అయిదవ తేదీన జరుగుతాయి.

రాష్ట్ర ఐ. ఎన్. టి. యు. సి., ఏ. ఐ. టి. యు.సి.ల ఆధ్వర్యంలో నడిచిన మాచెర్ల సిమెంటు కార్మికుల సమ్మె. కార్మికులలో సంఘీభావానికి చక్కని ఉదాహరణ అని శ్రీ సంజీవరెడ్డి పేర్కొన్నారు.

కార్మికులకు, యాజమాన్యానికి మధ్య సుహృద్భావ వాతావరణం ఏర్పడినందుకు శ్రీ సంజీవరెడ్డి హర్షం ప్రకటించారు.

నెల్లూరు, ఆగస్టు 31— నెల్లూరు జిల్లా పొదిలిలో 26వ తేదీన స్టేట్‌బ్యాంకికి కందుకూరు అర్. డి. ఓ. శ్రీ కె. సుబ్రహ్మణ్యం ప్రారంభోత్సవం చేశారు. అతిథులకు కవి గిరి ఏజెంటు శ్రీ ఐ. నాగనాథన్ స్వాగతం చెప్పారు. పొదిలి ఏజంటు శ్రీ జి. వి. సుబ్రహ్మణ్యం వందనసమర్పణ చేశారు.

మెదడులో తిష్ఠవేసిన శత్రువులే

అటవికులే అరిరేరినవారా?

సిడ్నీ, ఆగస్టు 31— మెదడులోని అతి సున్నితమైన భాగాలకు శస్త్రచికిత్స చేయడంలో న్యూగినీలోని ప్రాచీన అటవికులు అరిరేరినవారా?

న్యూగినీలోని పురాతన తీరంలో లభించిన కొన్ని పుర్రెలను పరీక్షించిన శాస్త్రవేత్తలకు ఈ అనుమానం కలిగింది. మెదడులో ఒత్తిడి కలిగినప్పుడు ఆధునిక శస్త్రచికిత్సకులు వరిగ్గా ఏదోటులో శస్త్రచికిత్స చేస్తారో అదేచోట ఈ పుర్రెలలో రంధ్రాలు కనిపించినవట. ఇవి ఆనాడు అటవిక శస్త్రచికిత్సకులు చేసిన అవశేషాలు చిహ్నాలుగా జర్మన్ శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. బహుశా ఉన్మాదానికి, మెదడుకు సంబంధించిన లోపాలను తొలగించడానికి ఆ శస్త్రచికిత్సలు జరిగివుంటాయని వీరు అభిప్రాయపడుతున్నారు.

జనవాహనం

విశాఖలో రోడ్ల దుస్థితి

విశాఖ పారిశ్రామిక, వాణిజ్య రంగాలలో పురోభివృద్ధిని సాధిస్తున్న పట్టణం. అయితే, ఇక్కడి రోడ్ల దుస్థితిని చూస్తే చాలా బాధకలుగుతుంది. ముఖ్యమైన రోడ్లన్ని గతుకులతోను, గుంటలతోను నిండి, బస్సు ప్రయాణీకులకు, మోటారు వాహనాలకు అపారమైన కష్టనష్టాలను కలిగిస్తున్నాయి. వర్షాకాలంలో మరికి గుంటలు ఏర్పడి. దోమలకు నివాసయోగ్యంగా పరిణమిస్తున్నాయి. ముఖ్యంగా బస్సుస్టాండు దగ్గర వున్న రోడ్లు గతుకులు తలదుకుంటేనే గుండె జారిపోతాయి. అధికారులు, మునిసిపాలిటీవారు తగు శ్రద్ధ తీసుకొని రోడ్ల మరమ్మతులకై తక్షణ చర్యలు గైకొనవలసిందిగా కోరుతున్నాను.

డి. సిహెచ్ వెంకట్రావు,
విశాఖపట్నం.

* * *

విశాఖ బస్సుస్టాండు

విశాఖలో శ్రీ నెహ్రూ స్మారక బస్సుస్టాండు ఈ నెల 28వ తేదీన ఏర్పాటయింది. సుమారు 84 బస్సుల రాకపోకలకు ఇది స్థావరం. ఇక్కడినుంచి ఉదయం 3.30 గంటలకు మొదటి బస్సు బయలుదేరుతుంది. అర్ధరాత్రి ఒంటిగంట వరకు ఆఖరి బస్సు ఈ స్టాండు చేరుతుంది. ఉదయంనుంచి అర్ధరాత్రి వరకు వందలాది ప్రయాణీకులు ఈ స్టాండువద్ద వేచివుంటారు. స్టాపింజర్ పైన్‌లో విద్యుత్‌దీపాలుగాని, బుకింగ్ ఆఫీసుగాని ఏర్పాటు చేయకపోవడం లోపమేనియం. అదీగాక ప్రయాణీకుల సామానులకు ఏమాత్రం భద్రత లభించడంలేదు. తరచు దొంగతనాలు జరుగుతున్నాయి. ఈ కారణాలు దృష్ట్యా మునిసిపాలిటీవారు విద్యుదీకరణకు, బుకింగ్ ఆఫీసు ఏర్పాటుచేయడానికి ప్రయాణికుల్యార్థం ఇతర వసతులు కల్పించేందుకు పూనుకొనగలరని ఆశిస్తున్నాము.

హార్బరు యూత్ కాంగ్రెసు,
విశాఖపట్నం.

* * *

"దళితజన సంక్షేమం"

సాంఘిక సంక్షేమశాఖను దళితజనుల సంక్షేమం కొరకు స్థాపించారు. సంక్షేమ కార్యక్రమంలో భాగంగానే అనేక విద్యార్థి వసతిగృహాలు, పాఠశాలలను స్థాపించారు. ఈ శాఖ హరిజన సంక్షేమశాఖగా వున్నప్పుడు కూడా ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు, ప్రధానోపాధ్యాయుల నియామకాల సందర్భంగా హరిజనులు వెనుకబడిన జాతుల అభ్యర్థులకు ప్రాధాన్యం ఇచ్చేవారు. కాని, రానురాను ఈ ప్రాధాన్యమైన విషయాన్ని ప్రస్తుత సాంఘిక సంక్షేమశాఖవారు విస్మరించి, ఏ శాఖను దళితజనుల సంక్షేమం కొరకు ఉద్దేశించారో అదేశాఖలో షెడ్యూల్డు, ఇతర వెనుకబడిన జాతుల అభ్యర్థులకు ప్రాధాన్యత మివ్వడం మానివేశారు.

సంక్షేమ శాఖ వారు దళిత జనుల అభ్యర్థులకు న్యాయంచేస్తారని ఆశిస్తున్నాము.

తాతా సూర్యనారాయణ,
ప్రెసిడెంటు, పశ్చిమ గోదావరి జిల్లా వెనుకబడిన జాతుల సంఘం, ఏలూరు.

వార్తల లోనివ్యక్తి

కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి

బక్షీ ఘులాంమహమ్మద్

కాశ్మీర్‌లో బక్షీ ఘులాం మహమ్మద్ తిరిగి అధికారంలోకి వస్తాడా? కాశ్మీర్‌లో ఇప్పటికీ బక్షికి విశేషమైన వలుకుబడి కలదని అక్కడ వర్యటించి తిరిగివచ్చిన కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి శ్రీ రఘునాథ్‌సింగ్ ప్రకటన చేయడంతోను, బక్షి మొన్న ఢిల్లీలో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌ను కలుసుకొనడంతోను ఈ ప్రశ్నకు అవకాశం కలిగింది.

దీనికితోడు బక్షి కాశ్మీర్ కాంగ్రెసులో చేరకుండా, కాంగర్వంలో కలిసిపోయిందనుకున్న జాతీయ మహాసభను పునరుద్ధరించడం మరింత అనుమానానికి ఆస్కారమిచ్చింది.

బక్షి ఘులాం మహమ్మద్ ఉపాధ్యాయుడుగా జీవితాన్ని ప్రారంభించారు. కొంతకాలం తర్వాత ఆయన రాజకీయ రంగంలో ప్రవేశించి, గాంధీజీ నిర్మాణ కార్యక్రమానికి అంకితుడై, స్వయంగా నూలు వడకడం ప్రారంభించాడు.

స్వాతంత్ర్యోద్యమంలో ఆయన మొదటిసారిగా శ్రీకృష్ణజన్మ స్థానానికి వెళ్ళడం 1934లో. ఆ తర్వాత మరి మూడుసార్లు ఆయన జెయిలులో ప్రభుత్వ అతిథిగా వున్నాడు. 1938 నాటి ఉద్యమంలో బక్షీ అజ్ఞాతవాసంలోకి వెళ్ళాడు. 1946లో కాశ్మీర్ జాతీయ మహాసభ "క్విట్ కాశ్మీర్" ఉద్యమాన్ని ప్రారంభించినప్పుడు బక్షీ ధైర్యసాహసాలు మరొకసారి వ్యక్తమయినాయి. ఆయన సంస్థానం నుంచి భారత భూభాగంలోకి తప్పించుకు వచ్చి కాశ్మీర్ ఉద్యమాన్ని గురించి భారతదేశంలో తీవ్రప్రచారం చేశాడు.

1947 లో కాశ్మీర్‌పై పాక్ కొండజాతి దుండగీడులు దాడిచేసినప్పుడు, అరాజ్యంలో శాంతిసేవను నిర్మించే బాధ్యతను జాతీయ మహాసభ బక్షికి అప్పగించింది. ఆ సందర్భంలో బక్షి చేసిన కృషివలితంగానే భారతీయ సైన్యాలు వచ్చేవరకు శ్రీనగర్ శత్రువుల చేతిలోపడకుండా వున్నది. కాగా, కాశ్మీర్‌లో ఏర్పడిన ప్రజాపంత్రివర్గంలో బక్షి సహజంగానే ఉపప్రధాని పదవిని స్వీకరించాడు.

1953 లో షేక్ అబ్దుల్లా విద్రోహధోరణి వనిగట్టిన బక్షి ఆయన అటలను సాగనివ్వలేదు. అబ్దుల్లా బర్తరఫ్ తర్వాత బక్షియే కాశ్మీర్ అధినేత అయినాడు. కాగా, 1953 నుంచి 1963 వరకు-ఒక దశాబ్దంపాటు కాశ్మీర్‌ను ఏకరాజ్రాధిపత్యంగా పరిపాలించినవాడు బక్షి.

1963 లో కామరాజ్ పథకం క్రింద ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన తరువాత బక్షికి చెడురోజులు ప్రారంభమైనాయి. ఆయన ప్రతిపక్షి అయిన శ్రీ సంషుద్దీన్ కాశ్మీర్ ముఖ్యమంత్రి పదవినుంచి వైదొలగవలసి వచ్చింది, తరువాత వచ్చిన ముఖ్యమంత్రి సాదిక్, బక్షిపై చేయబడిన అవినీతి ఆరోపణల విచారణకు ఒక కమిషన్‌ను నియమించాడు. బక్షిపై చేయబడిన అవినీతి ఆరోపణలు చాలా తీవ్రమైనవే. వాటిపై ఇంకా దర్యాప్తు సాగుతున్నది.

బక్షి భవిష్యత్తు ఆ కమిషన్ దర్యాప్తు ఫలితంపైనే హెచ్చుగా ఆధారపడి వున్నదనడం నిస్సందేహం.

శ్రీ సాదిక్ కేవలం ఒక వర్గనాయకుడని, రాష్ట్రాన్ని పాలించగల స్థ

మందగొడి పిల్లల సంక్షేమానికి చర్యలు

ఢిల్లీలో జరగనున్న సదస్సులో చర్చించి రూపొందించగలరట

న్యూఢిల్లీ, ఆగస్టు 31—

లక్షలాది తల్లిదండ్రులను చికాకుపరచే సమస్య—మానసికంగా మందగొడిగా వుండే పిల్లలు - గురించి వచ్చే నవంబర్‌లో ఇక్కడ జరిగే సదస్సులో పెక్కుమంది నిపుణులు చర్చిస్తారు.

ఇటీవల ఢిల్లీలో ఏర్పడిన శిశువుల సంక్షేమ మానసికంగా మందగొడిగా వుండే పిల్లల సమున్నతీకరణ సంస్థ ఆధ్వర్యాన ఈ సదస్సును ఏర్పాటు చేస్తున్నారు.

డాక్టర్లు, విద్యావేత్తలు మనస్తత్వ శాస్త్రవేత్తలు, సాంఘిక కార్యకర్తలు ఈ సదస్సులో పాల్గొంటారు.

ఈ సమస్యపై సమగ్రమైన గోష్ఠి జరుగుతుంది. పిల్లలలో చదువుకునే తీసుకొచ్చేందుకు అనువైన చర్యలను గురించి చర్చిస్తారు. ఇట్టికోవకు చెందిన పిల్లల విద్యాబోధన పద్ధతులను గురించి పరిశీలించడం జరుగుతుంది.

ప్రత్యేక పాఠశాలలను, పర్యవేక్షణలను నెలకొల్పడంతోపాటు, మందగొడిగ వుండే పిల్లల సంక్షేమానికి చట్టబద్ధమైన రక్షణ కల్పించడం గురించి ఈ సదస్సులో సమాలోచనలు జరుగుతాయి.

ఈ సదస్సులో తల్లిదండ్రులు కూడా పాల్గొంటారు. ఇట్టి తరహాకు చెందిన పిల్లల సంరక్షణలో అనుభవం కలిగినవారు తమ అనుభవాలను వివరిస్తారు.

దేశంలో ఈ విధంగా మానసికంగా మందగొడిగా వుండే పిల్లల సంఖ్యను గురించి సమగ్రమైన దర్యాప్తు జరగలేదు. అయితే 4,000 000 మంది పిల్లలు, పెద్దవారు ఇండియాలో వుండవచ్చునని అంచనా వేస్తున్నారు.

ఈ రుగ్మతకు అనేక కారణాలున్నాయి. పుట్టుకతోనే కొన్నివ్యాధుల వలన ఇది సంభవించవచ్చు.

వీరికి తగిన రీతిలో విద్యాబోధన, శిక్షణ గరపినట్లయితే వారు సమాజంలో తమవంతు పాత్రను విజయవంతంగా నిర్వహించగలరవడంలో ఎట్టి సందేహం లేదని నిపుణులు భావిస్తున్నారు.

చైనాలో క్షురకర్మ—మావో స్టైల్

చైనాలో సాంస్కృతిక విప్లవం సాగిస్తున్న "రెడ్ గార్డ్స్" యువకులు పాశ్చాత్యుల పద్ధతిలో జుట్టు పెంచినవారిని పట్టుకుని బలాత్కారంగా తలగొరిగి పరాభవిస్తున్నారని వార్త

బీహారులో వరదల తగ్గుముఖం

పూర్ణియా జిల్లాలో ఎనిమిది లక్షలమంది నిర్వాసితులయినట్లు వార్త

పాట్నా, ఆగస్టు 31— బీహార్‌లోని పూర్ణియా జిల్లాలో ఇటీవల వరదల వలన దాదాపు ఎనిమిది లక్షలమంది ప్రజలు నిర్వాసితులయినట్లు అధికారిక లెక్కలు తెలియవచ్చింది.

అయితే ఇప్పుడు వరదల తగ్గు ముఖం పట్టినవి.

రాజస్థాన్‌లోని గంగానగర్ జిల్లాలో వరదలవలన లక్ష ఎకరాలు పంట మునిగినవి.

మొరార్‌జీ వ్యవసాయ క్షేత్రంలో సాగు కింద కు తీసుకురాబడివున్న 18 వేల ఎకరాలు మునుపు గురియయినవి.

బీహార్‌లో వరదలవలన దెబ్బతిన్న ప్రాంతాలలో గృహాల మరమ్మతులు, వ్యవసాయ ఋణాలు, ఆహారం వస్త్రాలకి, వస్త్రాలు ఉచితంగా యివ్వడానికి ప్రభుత్వం 8.78 లక్షల రూపాయలను కేటాయించినది.

పూర్ణియా జిల్లాకో ఇద్దరు వరదలలో మునిగి చనిపోయారు.

25 కోట్ల నష్టం

వరదల బీభత్సం

పాట్నా, ఆగస్టు 31— బీహార్ వరదల వలన 25 కోట్లరూపాయల నష్టం సంభవించి వుండొచ్చని ప్రభుత్వం అంచనా వేసినది.

ఆహారధాన్యాలను సత్వరం సంపించవలసినదిగా కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థించినది.

బీహార్ వరదల పరిస్థితిని కూడ ప్రధానితో సంప్రతించగల నని కేంద్ర పౌర పాడుదం, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ పేర్కొన్నారు.

ముజఫర్‌పూర్ పట్టణానికి ప్రమాదం

ముజఫర్‌పూర్, ఆగస్టు 31—నికింద్రా పూర్ ప్రాంతంలో మొన్న శనివారంనాడు రెండు వందల అడుగుల పొడవున బుర్తి గండకి నది కరకట్టను గండివడిన ఫలితంగా నిన్న ముజఫర్‌పూర్ పట్టణానికి తీవ్ర ప్రమాదం వచ్చినది.

నిన్నటి అనగా ఇక్కు నది వరదకు కూలిపోయాయి. గండకి నది గండి మరింతగా పెద్దదైనది.

పట్టణాన్ని రక్షించడానికి ఇంజనీర్లు రేయింబవళ్ళు పనిచేస్తున్నారు.

అనేక ఇళ్ళను ఖాళీ చేయవలసినదిగా అధికారులు ఆదేశించారు. పోలీసు సూపరింటెండెంట్ నివాసభవనం ప్రమాదకరిగా పడిపోయినది.

కేంద్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ డాక్టర్ కె. ఎల్. రావు ఈ ప్రాంతాన్ని సందర్శించి ముజఫర్‌పూర్ పట్టణం రక్షణకు గైకొంటున్న చర్యలను పరిశీలించారు.

కొత్త ఏజంట్లు

ది. 1-9-66 నుంచి ఈ దిగువ ఉదహరించినవారు "ఆంధ్రజ్యోతి" దిన పత్రికను తమ స్వంత బాధ్యతపై విక్రయించుటకు ఏజంట్లుగా నియమితులైనారు.

అనంతపురం జిల్లా
వై. వెంకటేశ్వరరావు—కల్యాణ
వి. శీతారాములు—తలాడ
పి. మధుసూదనరావు—పైరా
శ్రీమతి మొవ్వా శేషరత్నం—పాలపంద

వరంగల్ జిల్లా
మహమ్మద్ వలీ—ములుగు
కె. రాజవీరయ్య—పరకాల
టి. రంగయ్యఏంతుల—జేడియాల

నల్గొండ జిల్లా
ఎ. నాగయ్య —నార్కెట్టుపల్లి
శ్రీమతి వై. భాగ్యమ్మ—ఓదుమల్లగిరి

కృష్ణా జిల్లా
జె. నాగేశ్వరరావు —జాయవరం
ఎస్. సుబ్బయ్య—పెనగంచిప్రోలు
పి. సుబ్బారావు—జి. కొండూరు

కర్నూల్ జిల్లా
కె. నాగిరెడ్డి—ఆళ్లగడ్డ
జి. నారాయణమూర్తి—సుత్తకూరు
జె. కులశయ్య—ఎర్రవరం

సర్క్యులేషన్ మేనేజర్
"ఆంధ్రజ్యోతి"

అక్షరాస్యతను మించి పెరుగుతున్న నిరక్షరాస్యత

న్యూఢిల్లీ, ఆగస్టు 30— దేశంలో అక్షరాస్యత కంటె నిరక్షరాస్యత ఎక్కువగా వృద్ధి అవుతున్నది.

ఇందుకు జనాభా పెరుగుదల నిరవరోధంగా కొనసాగడం కారణం. ప్రస్తుత అంచనాల ప్రకారం 1966 మధ్యలో ఇండియా మొత్తం జనాభా 49.89 కోట్లు

అక్షరాస్యత 1951 లో 17 శాతం నుంచి 1961 లో 24 శాతానికి హెచ్చింది. అదే కాలంలో నిరక్షరాస్యుల సంఖ్య 29.8 కోట్ల నుంచి 33.4 కోట్లకు పెరిగింది.

నిరక్షరాస్యత నిర్మూలనకు చతుర్థ ప్రణాళిక రెండుఅంశాల కార్యక్రమాన్ని సూచిస్తున్నది. మొదటి జనాభా పెరుగుదల పరిశీలించడానికి పెద్దఎత్తున కార్యక్రమాన్ని చేపట్టడం. రెండవది దేశవ్యాప్తంగా వయోజన విద్యా ఉద్యమాన్ని విస్తృతం చేయడం.

రాష్ట్రంలో రానున్న సాధారణ ఎన్నికలు

మూడు రోజులలో పోలింగ్ పూర్తికాగలదని ఎన్నికల ప్రధాన అధికారి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 31—

ఆంధ్రప్రదేశ్‌లోని సుమారు 41 పార్లమెంట్ స్థానాలకు, 287 అసెంబ్లీ స్థానాలకు మొత్తం మూడు రోజులలో ఎన్నికలు పూర్తికావచ్చునని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ శ్రావణ కుమార్ నే డిక్కడ వెల్లడించారు.

పార్లమెంటు నియోజక వర్గాలలో "పోలింగ్" పూర్తికావడానికి ఒకరోజుకంటే ఎక్కువ సమయం పట్టకూడదని ఎన్నికల సంఘం భావిస్తున్నట్టు విలేకరులు గోష్ఠిలో అయన తెలిపారు. రాష్ట్రంలోని 40 అసెంబ్లీ స్థానాలు, ఆరు పార్లమెంటు స్థానాలు షెడ్యూల్డ్ తెగలవారికి, 11 అసెంబ్లీ స్థానాలు, రెండు పార్లమెంటు స్థానాలు ప్రత్యేకించాడం.

"పోలింగ్" నిర్వహణకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 24,500 కేంద్రాలు ఏర్పాటుచేస్తారు. ప్రతి కేంద్రంలో ఒక అధికారితో సహా అరుగురు సిబ్బంది వుంటారు.

ఓటర్ల తుది జాబితా సెప్టెంబరు 19వ తేదీలోగా ప్రకటన కానున్న దృష్ట్యా, ఎన్నికల కార్యక్రమానికి తుదిరూపం ఇవ్వడం, కేంద్ర ఎన్నికల సంఘం దానిని ఆమోదించడం అక్టోబరు మాసాంతానికో లేక నవంబరు మొదటి భాగంలోనో పూర్తి కావచ్చునని అయన తెలియజేశారు.

కాంగ్రెసు, స్వతంత్ర పార్టీ, అతివాద మితవాద కమ్యూనిస్టు పార్టీలకు ప్రత్యేకించిన నాణెపు గుర్తులు కాక, ఇతర పార్టీలకు, స్వతంత్ర అభ్యర్థులకొరకు మరొక తొమ్మిది గుర్తులు వున్నాయని అయన తెలిపారు.

1962 ఎన్నికలకు మరుగు 35 లక్షల రూపాయలకు పైగా ఖర్చు అయింది. ఈసారి ప్రభుత్వం అంతకంటె ఎక్కువ వెచ్చించవచ్చు.

లోకో పోర్టిచూస్తే అవి తక్కువగా వున్నట్టు అర్థమౌతున్నదని శ్రీ భగత్ తెలిపారు

1966 మే నెలలో విదేశ మారక గ్రద్యం బదిలీలు 15.19 కోట్ల రూపాయల మేరకు జరగగా. కొత్త మారకం రేటుకు ముందు అయిదు రోజుల లోపల 1.5 కోట్ల మేరకు మాత్రమే బదిలీలు జరిగాయని అయన చెప్పారు.

రాష్ట్రపతి పాలనలో ప్రత్యేక తూరాలు

సంక్షిప్తంగా

హల్దియా నూనె కర్మాగారం

న్యూఢిల్లీ, ఆగస్టు 31— హల్దియా పెట్రోల్ శుద్ధికర్మాగారం స్థాపనపై సంప్రతింపులు త్వరలో ముగియగలవని, ఒప్పందం త్వరలో జరగవచ్చునని కేంద్ర పెట్రోలియం కెమికల్స్‌శాఖ మంత్రి శ్రీ జి. వి. అంగేశన్ నేడు పార్లమెంటుకో తెలిపారు.

విదేశ సహకారం గురించి సంప్రతింపులు ఇంకనూకొనసాగుతున్నవని అయనఅన్నారు రూపాయి మారకం ప్రాతిపదికపై సహాయం చేసే దేశాలనుంచి ఆకర్షణీయమైన ప్రతిపాదన వచ్చినదా అని ప్రశ్నించగా, మూడు "మంచి" ప్రతిపాదనలువచ్చినవని అన్నారు. అయన ఆ దేశాల పేర్లు చెప్పలేదు.

నాణ్యగల ప్రణాళికలో హల్దియావద్ద పెట్రోల్ శుద్ధి కర్మాగారం, పెట్రోకెమికల్స్ కర్మాగారం, ఎరువుల ఫ్యాక్టరీని నెలకొల్పడం జరగగలదని అయన అన్నారు.

అయిదవ ప్రణాళికలో పెట్రో-కెమికల్ పరిశ్రమల స్థాపన విషయం చేపట్టడం జరగగలదని అన్నారు.

కాస్యానికి కారణం పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంఅవసరమైన భూమిని సేకరించక పోవడం భవనాలను నిర్మించకపోవడం కాదని అయన అన్నారు. (యు. ఎన్. ఐ.)

కొత్త విదేశీద్రవ్య మారకంరేటు

రూపాయి విలువ తగ్గింపు అమలులోకి రాకముందే దానికి సంబంధించిన వార్త వెల్లడైనదన్న ప్రతిపక్షాల ఆరోపణను నేడు రాజ్యసభలో ఆర్థిక సహాయమంత్రి శ్రీ వి. ఆర్. భగత్ ఖండించారు.

ఈ సమస్యపై ప్రశ్నపరంపరకు సమాధానమిస్తూ, రూపాయి విలువ తగ్గింపుకు అయిదు రోజుల పూర్వం బ్యాంకుల విదేశ మారక ద్రవ్యం లావాదేవీలను పరిశీలిస్తే అవి అసాధారణంగా లేవని తేటతెల్లమౌతున్నదని, వాటిని మే మాసపు వ్యాపారపు లెక్కలతో పోల్చిచూస్తే అవి తక్కువగా వున్నట్టు అర్థమౌతున్నదని శ్రీ భగత్ తెలిపారు

1966 మే నెలలో విదేశ మారక గ్రద్యం బదిలీలు 15.19 కోట్ల రూపాయల మేరకు జరగగా. కొత్త మారకం రేటుకు ముందు అయిదు రోజుల లోపల 1.5 కోట్ల మేరకు మాత్రమే బదిలీలు జరిగాయని అయన చెప్పారు.

కుటుంబనియంత్రణ పథకాల అమలు

పెద్దఎత్తున ఉద్యమంగా కొనసాగించాలని రాష్ట్రప్రభుత్వాలకు కేంద్రం సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 31—

కుటుంబ నియంత్రణ పథకాలను పెద్దఎత్తున కొనసాగించే ఉద్యమంగా రూపొందించాలని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ రాష్ట్ర ప్రభుత్వాలను కోరినది.

ఈ కార్యక్రమాన్ని ప్రజలు ఆమోదించే విధంగా చేయడానికి స్థానిక నాయకులు ప్రధాన పాత్రను నిర్వహించవలసి వుంటుంది.

స్థానిక స్వపరిపాలన కేంద్ర మండలి ఉదయపూర్ సమావేశం పిపారులను రాష్ట్ర ప్రభుత్వాలు అమలుజరపాలని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ కోరినది.

అయిదు అంశాల పథకాన్ని కేంద్రం రాష్ట్రాలకు కుటుంబ నియంత్రణ ఉద్యమం విజయవంతం కావడానికి సూచించినది.

కంపెనీలకు పన్ను చెల్లింపునదుపాయం

కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 31— నిర్ణీత వస్తువులను ఉత్పత్తిచేసే కంపెనీలకు పన్నుల చెల్లింపులో వరతి వర్తింపిస్తాయని యిచ్చే పథకాన్ని కేంద్ర ఆర్థిక శాఖ నిన్న ప్రకటించింది.

అందనాలకంటె మించి అధికంగా పన్ను చెల్లించవలసిన సందర్భాలలో ఈ సదుపాయం కల్పిస్తాయి. అదాయం పన్ను, వర్తకాన్నా విషయంలో ఈ సదుపాయం వర్తిస్తుంది.

బెంగాల్‌లో 14 ప్రతిపక్షాల ఒప్పందం

కాంగ్రెసేతర ప్రభుత్వం ఏర్పాటుకు ప్రయత్నాలు

కలకత్తా, ఆగస్టు 31—రాష్ట్రంలో కాంగ్రెసుకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడానికి తోడ్పడేవిధంగా ఎన్నికల కర్దుబాటును చేసుకొనాలని పశ్చిమ బెంగాల్‌కు చెందిన 14 ప్రతిపక్షాల నాయకులు నిర్ణయించుకున్నారు.

వారి సమావేశం అనంతరం ఒక సంయుక్త ప్రకటన జారీచేశారు. పశ్చిమ బెంగాల్‌లో కాంగ్రెసును ప్రజల సంక్షేమం ప్రయోజనం దృష్ట్యా వచ్చేఎన్నికలలో ఓడించడం తప్పనిసరిగా జరగవలసిన కర్తవ్యమని పేర్కొన్నారు.

కాంగ్రెసేతర ప్రభుత్వం ఏర్పాటుకు ప్రతిపక్షాలు బాధ్యతను స్వీకరించవలసి వుంటుందని కూడా వారు పేర్కొన్నారు

ఒక కార్యక్రమంపై ప్రతిపక్షాలు అంగీకారానికి రావాలని, ఎన్నికల పర్దుబాట్లు చేసుకొనాలని వారు సూచించారు.

నూజివీడులో విద్యార్థుల సమ్మె

నిరవధికంగా కొనసాగింపు: పట్టణంలో పూర్తి హర్తాళ్

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నూజివీడు, ఆగస్టు 31— జిల్లా పరిషత్తువారు నిర్వహిస్తున్న నెలసరి క్లాసు పరీక్షలను నిరసిస్తూ స్థానిక విద్యార్థులు నిరవధికంగా జరుపుతున్న సమ్మెకు సామూహికంగా నిన్న పట్టణంలోని వివిధ వ్యాపార సంస్థలవారు పూర్తిగా హర్తాళ్ జరిపారు.

తమ కోర్కెలు నెరవేరేంతవరకు పాఠశాలలకు సెలవుకూడను విద్యార్థులు ప్రకటిస్తున్నారు.

మచిలీపట్టణానికి శివాలరావుపేట సుబ్రహ్మణ్యాపురంలో అగస్టు 30వ తేదీన అగ్నిప్రమాదం సంభవించగా, ఇద్దరు వ్యక్తులు గాయపడినట్టు, మూడు పెంకుటిళ్లు దగ్ధమైనట్టు తెలుస్తున్నది.

ఉత్తర వియత్నాం ప్రతినిధితో డిగోల్ సంభాషణావకాశాలు

నామ్‌పెన్, ఆగస్టు 31—

ప్రెసిడెంట్ డిగోల్ తటస్థరాజ్యమైన కంబోడియా సందర్శన సందర్భంలో ఉత్తర వియత్నాం ప్రభుత్వ ప్రతినిధితో సమావేశం జరపవచ్చునని నిన్న ఇక్కడ విశ్వసనీయంగా తెలియవచ్చింది.

ప్రెసిడెంట్ డిగోల్ ఉత్తర వియత్నాం నాయకులనో, వియత్కాంగ్ ప్రతినిధులనో కలుసుకుని, శాంతిపర్యంతకగల అవకాశాల గురించి సంభాషణలు జరపగలరన్న ఊహాగానం ఇక్కడ ద్యోతకమౌతున్నది.

ఇటవలనే ఇక్కడికి ఉత్తరవియత్నాం రెసిడెంట్ ప్రతినిధిగా వచ్చిన గుయెన్‌ధూ అంగోతో జనరల్ డిగోల్ 20 నిమిషాల పాటు సమావేశం జరపవచ్చునని కంబోడియన్ వర్గం తెలియజేసింది.

అయితే, అయన వియత్కాంగ్ రాజకీయ విభాగమైన దక్షిణవియత్నాం విమోచన సమాఖ్య ప్రతినిధులతో ప్రత్యక్షంగా సంప్రతింపులు సాగించక పోవచ్చునని ఆ వర్గం పేర్కొన్నది.

జాన్సన్-డిగోల్ సమావేశం

వాషింగ్టన్, ఆగస్టు 31— ప్రెసిడెంట్ జాన్సన్, ప్రెసిడెంట్ డిగోల్‌లమధ్య అధ్యక్షత భావిలో సమావేశం జరిగే అవకాశాలు కలవని నిన్న వైట్‌హౌస్ సూచించింది.

అయితే అట్టి సమావేశానికి ప్రస్తుతం ఏమీ ప్రయత్నాలు జరగడం లేదని వైట్ హౌస్ పేర్కొన్నది.

తగిన సమయం వచ్చినప్పుడు ఫ్రెంచి నాయకులతో సమావేశం జరపడం ప్రెసిడెంట్ జాన్సన్‌కు సంతోషదాయకం కాగలదని వైట్‌హౌస్ ప్రతినిధి బిల్‌మోయర్స్ పత్రికా గోష్ఠిలో చెప్పారు.

ఎ. ఎఫ్. పి. విలేకరి ఇంకా ఇలా వ్రాస్తున్నాడు:

తగిన సమయం వచ్చినప్పుడు అట్టి సమావేశాన్ని ఏర్పాటుచేయడానికి ఉభయదేశాల మధ్య సంప్రతింపులు జరగగలవని శ్రీ మోయర్స్ తెలిపాడు. ప్రస్తుతం అ విధమైన సమాలోచనలు ఏవీ జరగడంలేదని అయన అన్నారు.

ఫ్రెంచి ప్రెసిడెంట్ ప్రస్తుత పర్యటన సందర్భంలో గ్వాడేలూప్‌లో డిగోల్-జాన్సన్ సమావేశం జరగడం సముచితం కాగలదన్న సెనేట్ డెమొక్రాటిక్ మెజారిటీ నాయకుడు మైర్ మాన్స్‌ఫీల్డ్ ప్రతిపాదనపై వ్యాఖ్యానించ్రా శ్రీ మోయర్స్ ఈ విషయాన్ని తెలియజేశారు.

నామ్‌ఫెన్‌లో డిగోల్‌కు ఘనస్వాగతం

నామ్‌పెన్, ఆగస్టు 31— ప్రెసిడెంట్ డిగోల్ నిన్న నామ్‌పెన్ వచ్చినప్పుడు అదర్శప్రాయుడైన పాశ్చాత్య నాయకుడుగా ఘన స్వాగతం పొందాడు.

ప్రెసిడెంట్ డిగోల్ కంబోడియా అగమనంతో అయన ప్రస్తుత ప్రవంద పర్యటనలో తృతీయఘట్టం- బి హు కా క్లిష్టఘట్టం ప్రారంభమైంది.

అయన ఫ్రెంచి పోమాలీలాండ్‌ను, ఇతియోపియాను సందర్శించిన విమృత ఇక్కడికి వచ్చారు. ఇది వియత్నాం యుద్ధారాజాలు వినగలిగినంత మేరలో నేకలను, నామ్‌పెన్‌కు 50 మైళ్ళ దూరంలోనే వియత్నాం కలదు. ఇటవలి ప్రాంతమైన పరిహత్తులో అమెరికన్ బాంబర్లు దాడులు జరిపినప్పుడు వాటి కరోర ధ్వనులు నామ్‌పెన్ వాసులకు వినిపిస్తాయి.

ఫ్రెన్చ్ నరోదమ్ విమానాశ్రయంలో డిగోల్‌కు స్వాగతంచెబుతూ, అయన ఆదర్శప్రాయుడైన పాశ్చాత్య రాజ్యాధినేత అని, మహాప్రాజ్ఞుడని అభివర్ణించాడు.

డిగోల్ నాయకత్వాన ఫ్రాన్స్ వహిస్తున్న ప్రత్యేక పాత్రను ప్రశంసిస్తూ పాశ్చాత్య ప్రపంచం పట్ల అసియా ప్రజలు, ఇతరులు అసమ కోల్పోలేదని, అందుకు జనరల్ డిగోల్ అభినందనీయుడని ఫ్రెన్చ్ విమానాశ్రయ పేర్కొన్నాడు.

ఉత్తరవియత్నాంపై అమెరికా విమానదాడులు

సైగాన్, ఆగస్టు 31— అమెరికా విమానాలు నిన్న ఉత్తరవియత్నాంలోని ఒక రోడ్డుమీద వెడుతున్న సైనిక శకట దళంపై బాంబులు జారవిడిచి, విధ్వంసం చేశాయి.

ఈ రోడ్డు అంతకు క్రితం రోజున అమెరికా విమానాలు దాడిజరపగా చిన్నాభిన్నమైన వస్తువులు వాహనాల శిథిలాలతో, భయదమైన రూపాన్ని దాల్చింది.

అమెరికా విమానదళం ఎఫ్-105 థండర్ చీఫ్ జెట్ విమానాలు 13 బారిలను ధ్వంసమొనర్చి, వాల్లు ఇతర వాహనాలను నష్టపరచాయని నేడు అమెరికా సైనిక ప్రతినిధి చెప్పాడు.

ఉత్తర వియత్నాంపై నిన్న జరిగిన ఇతర దాడులలో అమెరికా నౌకాదళం జి.ఎ.-4 స్కయిహాక్స్ విమానాలు రోత్రాంగ్ పెట్రోల్ గిడ్డంగిని విధ్వంసం కావించాయి. అగ్నిగిడ్డంగి దక్షిణ నగరమైన విన్‌కు ఉత్తరంగా 34 మైళ్ళలో వున్నది.

దక్షిణ వియత్నాంలో నిన్న ప్రభుత్వ దళాలు వియత్కాంగ్ గెరిల్లాలతో పది గంటల పాటు పోరాటం జరిపాయి. ఈ సంఘర్షణ సైగాన్‌కు సైబుకి దిశగా 40 మైళ్ళలోగల మేకాంగ్ డెల్టాలో జరిగింది.

33 మంది వియత్కాంగ్ గెరిల్లాలు విహతులైనారని, ప్రభుత్వ బలాలకు స్వల్ప నష్టాలు కలిగాయని దక్షిణ వియత్నాం ప్రతినిధి చెప్పాడు.

చైనాతో వివాదం పరిష్కారం

శ్రీ ఆర్. కె. నెహ్రూ ఆశాభావం

న్యూఢిల్లీ, ఆగస్టు 31—చైనాతో వివాదం పరిష్కారానికి అవకాశాలు వుండాలని విదేశాంగశాఖ మాజీ కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ నిన్న సూచించారు.

ప్రవంచ వ్యవహారాల ఇండియా మండలి అధ్యక్షతన జరిగిన ఒక సమావేశంలో "చైనా,పాకిస్తాన్‌లతో ఇండియాసంబంధాలు" అనే అంశంపై శ్రీ ఆర్. కె. నెహ్రూ ప్రసంగిస్తూ, చైనాతో వివాదం పరిష్కరించుకోవడం అసాధ్యమైన విషయంకాదని తాను అభిప్రాయపడుతున్నట్టు పేర్కొన్నారు.

చైనాతో ఉన్నత స్థాయి రాజకీయ ప్రాతిపదికపై సంప్రదింపులు వుండాలని అయన సూచించారు. దానివలన ఆదేశాన్ని గురించి సమగ్రంగా తెలుసుకొనడం సాధ్యపడగలదని అన్నారు.

ఇండియా, ఆసియాలో అగ్రరాజ్యంగా రూపొందలేకపోతున్నదని, చైనాకు గాని, పాకిస్తాన్‌కుగాని విజయపడడమనవసరం లేదని, ఈపాతి పదికపై మన విధానాలు వుండరాదని శ్రీ ఆర్. కె. నెహ్రూ అన్నారు.

పాకిస్తాన్ హైకమిషనర్ కలకత్తా ఆగమనం

కలకత్తా, ఆగస్టు 31—ఇండియాలో పాకిస్తాన్ హైకమిషనర్ శ్రీ ఎం. అర్షద్ హుస్సేన్ ఢిల్లీనుంచి విమానంలో నేడు ఇక్కడికి వచ్చారు. అయన కలకత్తాలో ఒక రోజు వుంటారు.

మహారాష్ట్ర గవర్నర్ డాక్టర్ పి. వి. చెరియన్ అగస్టు 30వ తేదీన మాట్లాడుతూ ప్రస్తుతం క్రీడారంగ ప్రత్యేకమైన కళగా పిల్లలు భావిస్తున్నందున దానిలో కృతకృత్యులు కావడానికి సంపూర్ణమైన క్రీడా పరిజ్ఞానాన్ని గడించాలని ఉద్బోధించినట్టు మద్రాసువార్త.

లిన్ పియావోకు ఉన్నత పదవి

హాంగ్‌కాంగ్, ఆగస్టు 31—చైనా రక్షణమంత్రి లిన్ పియావో విప్లవ సైనిక మండలి అధ్యక్ష పదవిని స్వీకరించాడు. అయన ఇంతకుపూర్వం ఈ మండలికి ఉపాధ్యక్షుడుగా వుండేవాడు.

ఈ విషయాన్ని నిన్న రాత్రి పీకింగ్ రేడియో సైనిక కమ్యూనిస్టు అధికారి రేడియో చియన్ ప్రకటించాడు.

చైర్మన్ మావో ఇదివరకు సైనికమండలి అధ్యక్షుడుగా వుండేవాడు. అ పదవిలో మార్షల్ లిన్ పియావో నియమితుడైనదని పెకింగ్‌నిన వార్త ప్రచురపడింది.

చైనా చర్యపట్ల తూర్పుజర్మనీ నిరసన

తూర్పుబెర్లిన్, ఆగస్టు 31— పీకింగ్‌లో ఇటీవల రెడ్‌గార్డ్ ప్రదర్శనలు జరిగినప్పుడు తమ దౌత్య ప్రతినిధులను, వారి కుటుంబాలను అగౌరవపరచినందుకు చైనాకు తూర్పు జర్మనీ తీవ్ర నిరసన తెలియజేసింది.

రిపబ్లికన్ పోటీలన్న పార్టీ నాయకుడు శ్రీ ఎన్. శ్రీకంఠన్ నాయర్ అగస్టు 30 వ తేదీన మాట్లాడుతూ, కేరళలో ఏర్పడనున్న కాంగ్రెసేతర పార్టీల ఫ్రంట్‌లో తమ పార్టీ భాగస్వామి కాజాలదని ప్రకటించినట్టు ఆకాశ్వాణి వార్త.

జీతం రోజు మీరు పొదుపు చేయండి

ప్రతినెల క్రమం తప్పకుండా డబ్బు పొదుపు చేయడానికి

క్యుములేటివ్ టైం డిపాజిట్ అక్కౌంట్‌ను

తెరవండి

(కాం పరిమితి 5, 10, మరియు 15 సంవత్సరాలు)

పే రోల్ సేవింగ్సు గ్రూప్‌లో చేరండి

DA-66/298

జాతీయ పొదుపు ఉద్యమ సంస్థ

5¼ శాతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ఋణం 1978

కొరకు పెట్టుబడి పెట్టండి. విడుదల విలువ రు. 98-00

శాతం 1966 సెప్టెంబరు 12 న ప్రారంభించబడును.

వసూళ్ళు సమారుగా రు. 7.50 కోట్లకు చేరడంతోనే ప్రత్యేకంగా తెలియపరచకుండానే ఈ ఋణసేకరణ నిలిపివేయబడుతుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ 1966 సెప్టెంబరు 17 తర్వాత ఈ ఋణసేకరణ కొనసాగదు.

వీరవల్లి పంచాయితీ

టెండరు

గన్నవరం తాలూకా వీరవల్లి గ్రామ పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారికి పంచాయితీ యేర్యాలోని యీక్రింది పనులు చేయుటకు, డిపాజిటు చెల్లించి సీలువేయబడిన టెండర్లు ది 16-9-66 వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల వరకు కోరబడుచున్నవి, పదకు టెండర్లు అదే దినము సాయంత్రం 4 గంటలకు హాజరైన టెండర్లు దార్ల సమక్షములో పంచాయితీ కార్యాలయములో తెరువబడును. ఎస్టిమేటు వివరములు ఆఫీసు పనివేళల లో తెలుసుకొనవచ్చును.

పనిపేరు	ఎస్టిమేటు మొత్తం	డిపాజిటు
1. యూదులపేటలో పాయఖానా దొడ్లు నిర్మించుట	రు. 3,000/-	రు. 150/-
2. వీరవల్లి to రాజగోపాలపురం పోవు రోడ్డులో వీరవల్లి లిమిట్సులో పెంటలు వేయుట,	రు. 4,040/-	రు. 210/-
3. పంచాయితీ యేర్యాలోని సైడ్రెయిన్సు పైన కల్వర్టులకు మరమ్మతులు చేయుట,	రు. 2 200/-	రు. 110/-

(సం) కె. శివరామిరెడ్డి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

వి. బి. రాజు, జె. వి. నరసింగరావుల పి. సి. సి. సభ్యత్వాల రద్దుకు అవకాశాలు

విస్పష్టంగా కానవస్తున్నట్టు ఢిల్లీ వార్త

తాజా పరిణామాలపై ప్రదేశ్ కాంగ్రెసు కమిటీలోని అధికార వర్గాలలో కలవరం

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి) న్యూఢిల్లీ, ఆగస్టు 30

1949లో కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ చేసిన తీర్మానాన్ని బట్టి శ్రీయుతులు వి. బి. రాజు, జె. వి. నరసింగరావు గారల ప్రదేశ్ కాంగ్రెసు సభ్యత్వం రద్దుకావడానికి విస్పష్టమైన అవకాశాలున్నట్టు తెలుస్తున్నది.

రాష్ట్ర రోడ్డురవాణాసంస్థ అధ్యక్షుడుగావున్నందువల్ల శ్రీవి. బి. రాజు ప్రదేశ్ ఎలెక్షన్ కమిటీ సభ్యత్వాన్ని కోల్పోవలసి వస్తుందేమోనని ప్రదేశ్ కాంగ్రెసులోని అధికార పక్షంవారు కలవరపడుతున్నట్టు "ఆంధ్రజ్యోతి" హైదరాబాద్ ప్రతినిధి వ్రాస్తున్నారు.

గత రెండు రోజులముంచి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ తిమ్మారెడ్డి ఇక్కడే వున్నారు. సెప్టెంబర్ ఒకటవ తేదీకి ముఖ్యమంత్రి ఇక్కడకు రాగలరని తెలుస్తున్నది.

ఆంధ్ర కాంగ్రెసులో జరిగిన అక్రమాలకు సంబంధించి నయోధ్య-వర్గంచేసిన ఆరోపణలపై వచ్చే కొద్దిరోజులలో ఎ. ఐ. సి. సి. ఒక నిర్ణయం తీసుకుంటుందని తెలుస్తున్నది

పి. సి. సి. లో అధికార వర్గాల కలవరం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 30 — రాష్ట్ర రోడ్డురవాణాసంస్థ అధ్యక్షుడుగా వున్నందువల్ల శ్రీ వి. బి. రాజు ప్రదేశ్ ఎలెక్షన్‌కమిటీ సభ్యత్వాన్ని కోల్పోవలసి వస్తుందేమో నని ప్రదేశ్ కాంగ్రెసులోని అధికారవర్గం వారు కలవర పడుతున్నట్టు తెలుస్తున్నది.

రోడ్డు రవాణాసంస్థ చైర్మన్ పదవికి శ్రీ రాజును ప్రభుత్వం నియమించిందని, ప్రభుత్వం కింద వ్యక్తిగతలాభానికి కోర్చదే ఉద్యోగాన్ని అతడు నిర్వహిస్తున్నా రని పేర్కొంటూకాంగ్రెసు అధ్యక్షునికి నయోధ్య వర్గంవారు ఫిర్యాదుచేశారు.

సాంకేతికంగా రోడ్డురవాణా సంస్థ చట్టబద్ధమైన సంస్థ అయినప్పటికీ, దాని అధ్యక్షుని నియమించినది ప్రభుత్వమేనని వారు పేర్కొన్నారు.

శ్రీ రాజు ప్రభుత్వోద్యోగిగా వున్నందువల్ల పార్టీలో పదవిని నిర్వహించడానికి అయన అర్హుడు కాదని నయోధ్యవర్గం వారు వాదిస్తున్నారు. అందువల్ల ప్రదేశ్ ఎలెక్షన్ కమిటీ పార్టీ ఉపాధ్యక్ష పదవి అయన రాజీనామా చేయాలనికూడా వీరు కోరారు.

రాష్ట్ర విద్యుచ్ఛక్తి సంస్థ అధ్యక్షుడు శ్రీ జె. వి. నరసింగరావు సభ్యత్వాన్ని కూడా నయోధ్యవర్గం వారు రద్దుచేయాలని కోరారు.

ప్రదేశ్ కాంగ్రెసు సభ్యుల జాబితా పరిశీలనను శ్రీ సాదిక్ అలీ ప్రారంభించి నప్పుడు ఈ సమస్యను పరిశీలనకు రాగలదని అనుకొంటున్నారు. ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ సిద్దారెడ్డి శుక్రవారం నాడు ఢిల్లీకి శ్రీ సాదిక్ అలీని కలుసుకొంటారు.

నయోధ్యవర్గంవారి విలేకరుల దృష్ట్యా, అధికార పక్షంవారు కూడావిడిగా ఈ సమస్యపై న్యాయ శాస్త్ర కోవిదులతో సంప్రతింపులు జరుపుతున్నారు.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డికి సాదిక్ అలీ ఆహ్వానం

గత రాత్రి కర్నూలు నుంచి తిరిగి వచ్చిన శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డికి జాబితాల పరిశీలనకు ఢిల్లీ రావలసిందిగా శ్రీ సాదిక్ అలీ మంచి తంతి వచ్చింది.

ఇదే విధంగా శ్రీ సందా నారాయణస్వామి కూడా శ్రీ సాదిక్ అలీ ఆహ్వానించారు. శ్రీ సుబ్బారెడ్డి రెండు లేదా మూడవ తేదీకి ఢిల్లీ వెళ్ళవచ్చు.

శ్రీమతి రుక్మిణమ్మ పేరు తొలగింపు

ఇది ఇలా వుండగా అధికారపక్షం వారు ఎన్నికైన సభ్యుల జాబితానుంచి శ్రీమతి బి. రుక్మిణమ్మ పేరును తొలగించారు, ఎలెక్షన్ కమిటీ నుంచి ఆమె పేరును తొలగించడానికే వారు ఈ చర్య గైకొన్నారు.

శ్రీమతి రుక్మిణమ్మ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీకి అనంతపురం జిల్లానుంచి ఎన్నికైనారని, అత్యాంత ఎలెక్షన్ కమిటీకి ఎన్నికైనారని, నయోధ్యవర్గాల వారు చెబుతున్నారు. గత రెండు సంవత్సరాలుగా ఆమె పి. సి. సి. సమావేశాలకు, ఎలెక్షన్ కమిటీ సమావేశాలకు కూడా హాజరవుతున్నారు. అసెంబ్లీ నియోజకవర్గంనుంచి శాసనసభ్యులిచ్చిన నిర్ణయానికి గత జూన్‌లో జరిగిన ప్రదేశ్ ఎలెక్షన్ కమిటీ సమావేశానికి కూడా శ్రీమతి రుక్మిణమ్మను ఆహ్వానించడం జరిగింది. ఆ సమావేశంలో ఆమె నయోధ్యవర్గాన్ని బలపరిచారు.

ఈ సమావేశం ముగిసిన తర్వాత ఎలెక్షన్ కమిటీని గురించి పి. సి. సి. అధికారులు పునరాలోచించి శ్రీమతి రుక్మిణమ్మ పేరును పి. సి. సభ్యుల జాబితానుంచి తొలగించడానికి నిర్ణయించారు.

ఆ నిర్ణయానికి అనుగుణంగా ఆమెను కిరువతేదీన జరిగిన పి. సి. సి. సమావేశానికి ఆహ్వానించలేదు.

తాను పి. సి. సి. కి ఎన్నికైనట్టు జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ చేసిన ప్రకటనతోసహా అవసరమైన పత్రాలను జోడించి శ్రీమతి రుక్మిణమ్మ ఎ. ఐ. సి. సి. కి ఫిర్యాదు చేశారు. ఈ విషయమై ఎ. ఐ. సి. సి. తుది నిర్ణయంకోసం వేచిచూస్తున్నారు.

కార్పొరేషన్ వ్యవహారాలలో శ్రీ తిమ్మారెడ్డి జోక్యం

శ్రీ కామరాజ్‌కు మునిసిపల్ కాంగ్రెసుపార్టీ సభ్యుల ఫిర్యాదు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 30 — ముఖాలకు అతీతంగా వుండవలసిన ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు పక్షపాత ధోరణి అవలంబించి సంస్థను విచ్ఛిన్నం చేయడానికి దోహదకారులవుతున్నారనికోరుతూ మునిసిపల్ కాంగ్రెసు పార్టీ సభ్యుడు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌కు ఫిర్యాదు చేశారని తెలుస్తున్నది.

నయోధ్యవర్గానికి చెందినవారని చెప్పబడే ఈ సభ్యుడు ధూల్‌పేట నియోజకవర్గం నుంచి కార్పొరేషన్‌కు ఉపఎన్నికలో పోటీ చేసేందుకు అభ్యర్థిని నిర్ణయించిన తీరును, స్థానిక సంస్థకు అభ్యర్థులను నిర్ణయించిన పద్ధతిని శ్రీ కామరాజ్ దృష్టికి తీసుకొని వచ్చినట్టు తెలుస్తున్నది.

సివిల్‌బోర్డులో అధిక సంఖ్యాకులు నిపాలం చేసిన అభ్యర్థిని త్రోసిపుచ్చి పి. సి. సి. ఉపాధ్యక్షుడు శ్రీ వి. బి. రాజు, మంత్రి శ్రీ గుడిమూర్తిని సంతృప్తి పరచేందుకు మరొక అభ్యర్థిని ధూల్‌పేట నియోజకవర్గం నుంచి పోటీపెట్టడంవల్ల అయన 1400 ఓట్ల తేడాలో వోడిపోయాడనికూడా వారు పేర్కొన్నట్టు తెలుస్తున్నది.

ప్రస్తుతం అధికారపక్షంలోవుంది కార్పొరేషన్‌లో అధిక సంఖ్యాకుల బలాన్ని నమ్మి తిరుగుకొనగలిగిన వారిలో శ్రీ వి. బి. రాజు, శ్రీ గుడిమూర్తి, శ్రీ జె. వి. నరసింగరావు, లోగడ తమవర్గం మైనారిటీగా వున్నప్పుడు కార్పొరేషన్ వ్యవహారాలలో ప్రతిపక్షాలతో చేతులు కలిపి కాంగ్రెసు అభ్యర్థులకు కారణభూతులైన పెద్దకు ఉదంతాలలోను ఉదహరిస్తూ తాము మాత్రం ఆలాంటి పని చేయదలచుకోలేదని క్రమశిక్షణలో ఏ పదవుల విషయంలోనైనా మెజారిటీ అభిప్రాయానికి కట్టుబడి వున్నామనికూడా వీరు శ్రీ కామరాజ్‌కు స్పష్టంచేశారు.

మొన్న జరిగిన మేయర్, డిప్యూటీమేయర్ ఎన్నికలలో నయోధ్యవర్గం వారందరూ అధికార పక్షం నిలబెట్టిన కాంగ్రెసు అభ్యర్థులకే ఓటువేసి గెలిపించారు.

చతుర్థ ప్రణాళికపై ఆచార్య రంగావ్యాఖ్య

న్యూఢిల్లీ, ఆగస్టు 30— చతుర్థ ప్రణాళిక ముసాయిదాపై వ్యాఖ్యానిస్తూ ఇది కాంగ్రెసుపార్టీ "గుత్తాధికార ఎన్నికల ప్రణాళిక గాని జాతీయ ప్రణాళిక కా"దని శ్రీయుతులు ఎన్. జి. రంగా, దత్తోజీరావు పటేల్, ఎస్. ఎస్. మారిస్వామి, వి. ఎల్. నరసింహారెడ్డి అభివర్ణించారు. వీరందరూ స్వేచ్ఛాంత్ర పార్టీ పార్లమెంటు సభ్యులే.

1967లో గడువు ప్రస్తుత కాంగ్రెసు పాలకులను గద్దెదించకపోతే ప్రజలు అనేకఇబ్బందులకు గురి కావలసి వస్తుందని వారు హెచ్చరించారు.

చతుర్థ ప్రణాళికలో "అదనపు పన్నులు, అదనపు కంట్రోల్స్, పరిపాలనా యంత్రాంగంలో, ప్రభుత్వ పరిశ్రమల మీద అదనపు వ్యయం జరపడంతోపాటు వ్యవసాయం పరిశ్రమలముఖ్యంగా వంపిణీ వ్యాపారంలో ప్రభుత్వ జోక్యం పెరిగిపోగలదని వారు హెచ్చరించారు.

ఐక్యరాజ్యసమితి పట్ల విద్యార్థుల పరిజ్ఞానం

సమాచార సేకరణకై దేశవ్యాప్తంగా పరీక్షలు

న్యూఢిల్లీ, ఆగస్టు 30— భారత దేశంలోని ఐక్యరాజ్య సమితి సమాచార విభాగం డైరెక్టరు శ్రీ రుడాల్ఫ్‌వెంట్ దుహర్, ఐక్యరాజ్య సమితి సమాచార పరీక్షవలన వారికోత్సవానికి స్థానిక కార్నెగీ కాన్వెంటులో ప్రారంభోత్సవం జేశారు. కలకాల ప్రిన్సిపాల్ అయనకు స్వాగతం చెప్పారు.

దేశంలోని అన్ని రాష్ట్రాలలో 695 కేంద్రాలలో ఒకే సారి ఈ వంక నిర్వహణ జరిగింది. 40573 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

పరీక్షలు భారత పాఠశాలల సంయుక్త సమాఖ్య ఆధ్వర్యాన జరిగినవి. ఐక్యరాజ్య సమితి విషయకంగా విద్యార్థుల విజ్ఞానాన్ని పరీక్షించడానికై పరీక్షలు జరిపారు. "మానవుల మెదడులలో యుద్ధాలకు అంకురార్పణ జరగడం దృష్ట్యా, శాంతి బీజాలను అక్కడే నెలకొల్పవలసి వున్నది" అనే ఆశయం పరీక్షలకు మూలం.

ప్రశ్నాపత్రంలో తొమ్మిది ప్రశ్నలు వున్నాయి. దేశవ్యాప్తంగా 273మంది ఉపాధ్యాయులు పరీక్ష పత్రాలను పరిశీలిస్తారు. అన్ని ప్రాంతీయ భాషలలో ప్రశ్నాపత్రం వెలువడింది. అక్టోబరు 24వ తేదీన "ఐక్యరాజ్యసమితి దినోత్సవం" సందర్భంగా పరీక్ష పరిణామ వెల్లడించడం జరుగుతుంది.

ఢిల్లీలో 621 మంది అరెస్టు

న్యూఢిల్లీ, ఆగస్టు 30—మితవాద కమ్యూనిస్టుల పార్లమెంట్ భవనం ముందు సెప్టెంబర్ ఒకటవ తేదీన ప్రదర్శన జరపనున్న సందర్భంలో శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా ముందు జాగ్రత్త దర్యాగా పోలీసులు నేటిరాత్రివరకు 621 మందిని అరెస్టుచేశారు.

అరెస్టు అయిన వారందరూ జాతీయ విద్రోహ శక్తులని పోలీసులు చెప్పారు.

ఇందిరా గాంధి ప్రభుత్వం రాజీనామా చేయాలని కోరుతూ మితవాద కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన గురువారం నాడు ఇక్కడ ప్రదర్శన జరుగనున్నది.

ప్రణాళికనమంసాయిదా పరిశీలనకు అఖిల పక్ష కమిటీ సమావేశం

ప్రతిపక్ష సభ్యుల గైర్‌హాజరు

న్యూఢిల్లీ, ఆగస్టు 30— చతుర్థ ప్రణాళిక ముసాయిదాను గురించి చర్చించడానికి ప్రణాళికపై అఖిల పక్ష కమిటీ సమావేశం నేడిక్కడ జరిగినది. అయితే ఈ చర్చలలో ప్రతిపక్ష సభ్యులలో అధిక సంఖ్యాకులు పాల్గొనలేదు.

ప్రణాళికను గురించి ఈ కమిటీని ఇంతకు పూర్వమే సంప్రతించనందుకు నిరసన తెలియజేస్తూ శ్రీ భూపేష్‌గుప్తా (కమ్యూనిస్టు), శ్రీ త్రిదిబ్ కుమార్ చౌధురి (ఆర్. ఎస్. పి.) లు ప్రధానికి ఒక లేఖ సంపారు.

లోకసభలో పి. ఎస్. పి. నాయకుడు శ్రీ ద్వివేది కూడా ఈ సమావేశంలో పాల్గొనలేదని తెలియవచ్చింది. ఈ కమిటీలోని మరి కొంతమంది ప్రతిపక్ష సభ్యులు రాజధానిలో లేకపోవడంగాని, సమావేశానికి హాజరు కాకపోవడంగాని జరిగింది.

ప్రణాళిక ముసాయిదాపై ఈ కమిటీ చర్చించింది. ఈ సమావేశానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధితో పాటు, ప్రణాళిక, ఆహార శాఖ మంత్రులు, ప్లానింగ్ కమిషన్ సభ్యులు, ఇద్దరు, ముగ్గురు కాంగ్రెసు ఎం. పి.లు, ఒక ఇండిపెండెంట్ సభ్యుడు హాజరైనారు.

ప్లానింగ్‌పై పార్లమెంట్ సలహా సంప్రతింపుల సంఘం రేపు సమావేశమై ప్రణాళిక ముసాయిదాను గురించి చర్చిస్తుంది.

ప్రణాళిక పెట్టుబడిని జాతీయాభివృద్ధి మండలి ఆమోదించి పార్లమెంటు ముందు దాన్ని ప్రవేశపెట్టిన తర్వాత ఈ సమావేశం జరగడం విశ్వయోగ్యమని శ్రీ ద్వివేది ఈ కమిటీకి వ్రాసినట్టు తెలుస్తున్నది.

వైద్యనాథధామ్ దేవాలయంలో రక్షా బంధన పూజలు

జనం తొక్కిడిలో ఒక వ్యక్తి మరణం

దేవఘర్ (బీహార్), ఆగస్టు 30— నేడు రాఖీ పూర్ణిమ (రక్షబంధన్ పౌర్ణమి) సందర్భంలో వైద్యనాథ్ ధామ్ దేవాలయాలలో పూజలు నల్పడానికి క్రిక్కిరిసి వచ్చిన జనం తొక్కిడిలో ఒక వ్యక్తి మరణించడం, మరి 20 మంది గాయపడడం జరిగింది.

అనేక మంది గాలి ఆడక మూర్ఛపోయారు.

దేశంలో నలుమూలలనుంచి 60 వేలకు పైగా యాత్రికులు ఈ దేవాలయానికి వచ్చారు.

ప్రణాళికలో ఇరిగేషన్ పథకాల కేటాయింపు

చాలినంతగా లేదని, మరి 230 కోట్లు అవసరం

కాగలదని కేంద్ర మంత్రి ఫక్రుద్దీన్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 30—

చతుర్థ ప్రణాళికలో దాదాపు అయిదారు వందల మధ్యరకం, పెద్ద ఇరిగేషన్ పథకాలకు 670 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగినదని, అత్యవసరమైన ప్రాజెక్టులను పూర్తిచేయడానికి ఇంకా 230 కోట్ల రూపాయలు అవసరమని ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ నేడు తన మంత్రిత్వ శాఖకు పార్లమెంట్ ఇష్టాగోష్ఠి సభలో సంప్రతింపుల సంఘం సమావేశంలో చెప్పినట్టు తెలుస్తున్నది.

ఇరిగేషన్ పథకాలకు కేటాయింపును పెంచాలని ఈ కమిటీ సభ్యులు కోరారు. ప్రభుత్వం తన కార్యక్రమాన్ని నిర్మాణంలో వున్న పథకాలకు మాత్రమే పరిమితం చేయకుండా, కొత్త పథకాలను కూడా చేపట్టాలని సభ్యులు కోరారు.

ఏనిమిది లేక తొమ్మిది పెద్ద ప్రాజెక్టులను ప్రస్తుత ప్రణాళికా కాలంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టాలని సభ్యులు ఏకగ్రీవంగా కోరారు.

జాతీయాభివృద్ధి మండలి నియమించిన ఉపసంఘం కొన్ని మేజర్ ప్రాజెక్టులను కేంద్రం తీసుకొనే విషయాన్ని గురించి పరిశీలించగలదని శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ చెప్పారు. ఈ ఉన్నత స్థాయి సంఘంలో పణువురు ముఖ్యమంత్రులు వున్నారు.

ప్రస్తుత ప్రణాళికలో వరదల నిరోధానికి కేటాయించిన 130 కోట్ల రూపాయలు చాలా తక్కువన్న సభ్యుల వాదనతో మంత్రి ఏకీభవించారు.

ప్రస్తుత ఆర్థిక పరిస్థితులదృష్ట్యా కొన్ని కోతలు అనివార్యమైనవని అయిన అన్నారు.

10 ప్రాజెక్టులకు అనుమతి నివ్వడం జరిగినదని మహారాష్ట్ర సభ్యులకు డాక్టర్. కె. ఎల్. రావు చెప్పారు. ఇదివరకే మంజూరు అయిన పథకాలను అమలు జరపడానికి ముందు కొత్తపథకాలను చేపట్టరాదన్న అభిప్రాయాన్ని సభ్యులు వెలిబుచ్చారు.

రాజస్థాన్ కాల్వను కేంద్రం తీసుకొనే విషయాన్ని గురించి రాజస్థాన్ ముఖ్యమంత్రితో ఇటీవల చర్చించడం జరిగినదని శ్రీ అహమ్మద్ చెప్పారు.

భూసార పరిరక్షణకు 11 కోట్ల రూపాయలు

భూసార పరిరక్షణకు తృతీయ ప్రణాళికలో నని కోట్ల రూపాయలు కేటాయించగా, చతుర్థ ప్రణాళికలో 11.09 కోట్లు కేటాయించనని అయిన అన్నారు

ఇప్పటివరకు చేపట్టిన ఇరిగేషన్ పథకాల వల్ల ప్రయోజనాలనుగురించి సభ్యులు ప్రశ్నించగా దేశంలో ఆహారోత్పత్తి అయిదుకోట్ల నుంచి 8.2 కోట్ల టన్నులకు పెరిగినదని అయిన అన్నారు.

పరక్కా బరాజ్‌నుగురించి మాట్లాడుతూ అనుకొన్న ప్రకారం నని జరుగుతున్నదని శ్రీ అహమ్మద్ హామీనిచ్చారు.

(యు. ఎన్. ఐ.)

కేరళ మితవాద కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ సి. అచ్యుతమేనన్ ఆగస్టు 30వ తేదీన మాట్లాడుతూ, కేంద్రప్రభుత్వం కేరళ అవసరాలవల్ల పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నదని ఆరోపించినట్టు తిరువేంద్రం వార్త.

అస్సాం రాష్ట్రంలో జాతీయ విద్రోహ శక్తుల కార్యకలాపాలు

ముఖ్యమంత్రి శ్రీ చాలిహా వివరణ

షిల్లాంగ్ ఆగస్టు 30 —

రాష్ట్రంలో అరాజకాన్ని వృద్ధిచేయడానికి విద్రోహశక్తుల విస్తృత కార్యకలాపాలవల్ల అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా నేడు శీఘ్ర అంతర్యుద్ధ వ్యక్తం చేశారు.

శ్రీ చాలిహా నేడు అసెంబ్లీలో రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితిని గురించి ఒక ప్రకటన చేశారు.

మిజో కొండలలో గత మార్చిలో తిరుగుబాటు, ఆతర్వాత డాండింగ్, దుప్లాంలో స్యాసింజర్ రైళ్ళ పేలుడులు, అధికధరలకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఆందోళనలు కొన్ని విదేశాలసహాయంతో జాతీయవిద్రోహ శక్తులు పన్నిన విద్రోహ కార్యకలాపాలలో భాగమేనని శ్రీ చాలిహా అన్నారు.

కొంతమంది జాతీయ విద్రోహ శక్తులు మనవైపు ఇరిని అనువరిస్తున్న ఒక పొరుగు దేశం సహాయంతో మిజో జిల్లాను స్వాధీనం చేసుకొనాలని గత మార్చిలో యత్నించారు.

ఆ పరిస్థితిని సమర్థంగా ఎదుర్కొని మామూలు పరిస్థితులను నెలకొల్పగలిగామని అయిన అన్నారు.

రాష్ట్ర చతుర్థ ప్రణాళికనిమిత్తం 25 కోట్లమేరకు అదనపు పన్నులు

ఆర్థికమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి సూచన

విశాఖలో ఉక్కుఫ్యాక్టరీ స్థాపనపై ఆశాభావం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 30—

చతుర్థ ప్రణాళిక ముసాయిదాలో రాష్ట్రానికు 7,073 కోట్లు కేటాయించబడింది అయితే రాష్ట్రానికు వారీగా దేనికి ఎంత కేటాయించబడిందో త్వరలో తెలుస్తుందని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి.

ఆంధ్ర ప్రభుత్వం చతుర్థ ప్రణాళికలో 700 కోట్లు ఖర్చుచేయాలని నిర్ణయించింది. అయితే నాగార్జునసాగర్, శ్రీ శైలం హైదరాబాద్ ప్రాజెక్టులకు అయ్యే ఖర్చుదీనిలోకి రాదు. ఈ రెండు ప్రాజెక్టుల నిర్వహణ బాధ్యత కేంద్రం తీసుకోవాలని అది పట్టుబడుతున్నది.

అయినవ ఉక్కు కర్మాగారానికి సంబంధించి ప్రణాళిక ముసాయిదాలో ఇదమిత్థమని నిర్ణయం చేయబడకపోయినప్పటికి ఢిల్లీ తుది నిర్ణయం తీసుకునే లోపుగా విశాఖపట్నంలోనే అది స్థాపించబడగలదనే ఆశాభావాన్ని రాష్ట్ర ప్రభుత్వం వ్యక్తం చేస్తున్నది. అయినవ ఉక్కు కర్మాగారానికి ప్రణాళికలో కేటాయించిన 60కోట్లు చిన్న మొత్తంగా పరిగణించబడుతున్నది.

రాష్ట్రప్రభుత్వం చతుర్థ ప్రణాళికకు 700కోట్లు పెట్టుబడి పెట్టాలని నిర్ణయించినది మూడవప్రణాళికలో 300కోట్లు మాత్రమే పెట్టుబడి పెట్టడం జరిగిందని ఆర్థిక మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి అన్నారు. ఈ 700 కోట్లలో 150 కోట్లు వచ్చే నాలుగు సంవత్సరాలలో రాష్ట్రంలోనే సేకరించగలదని హామీ ఇచ్చిందని అయిన అన్నారు. ఈ మొత్తంలో నూరుకోట్లు ప్రభుత్వ బుణాల మూలంగాను, చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం ద్వారాను, సేకరించడం జరుగుతుందని అయిన అన్నారు. ప్రస్తుతపు పన్నుల విధానంతోనే 25 కోట్ల మేరకు అదనపు ఆదాయం లభించగలదని రాష్ట్ర ప్రభుత్వం ఆశిస్తున్నది. మిగిలిన 25 కోట్లు కొత్తగా పన్నుల రూపంలో సేకరించవలసి వుంటుంది.

నాల్గవప్రణాళికలో రాష్ట్రప్రభుత్వం విద్యుచ్ఛక్తికి ప్రధాన స్థాన మిచ్చింది. దీనికి 200 కోట్లు కేటాయించడం జరిగింది. దాని తరువాత ఇరిగేషన్, పరిశ్రమలకు రెండవ స్థానం లభిస్తున్నది. మొదటి మూడు రాష్ట్ర ప్రణాళికలలో ఇరిగేషన్‌కు ప్రాధాన్యమివ్వబడింది.

రాష్ట్ర ప్రణాళిక పెట్టుబడి తుది రూపం చివరికి ఏమైనప్పటికి విద్యుచ్ఛక్తికి కేటాయించిన రెండువందలకోట్లలో మార్పేమీ రాదని డాక్టర్ చెన్నారెడ్డి అన్నారు.

చతుర్థ ప్రణాళికలో కేంద్రం స్థానించిన పన్ను పరిశ్రమలను వివిధ రాష్ట్రాల జనాల దృష్టితోను, ఇంతకుముందు జరిగిన కేటాయింపులను దృష్టికి తీసుకొని స్థానించాలని రాష్ట్ర ప్రభుత్వం వాదించినదని అయిన చెప్పారు.

వ్యవసాయాభివృద్ధికి దోహదం చేయగల తర కార్యక్రమాలకు కూడా ప్రధాన ప్రాముఖ్యం ఇవ్వాలని ప్రణాళిక ముసాయిదా సూచించింది.

వ్యవసాయ పరిశ్రమలకు సంబంధించి ఎరువులు, క్రిమి సంహారక మందులు, ట్రాక్టర్లు, వ్యవసాయ యంత్రాలు మొదలైన వాటికి జాతీయ వనరులు ఉపయోగించబడాలని ఈ ముసాయిదా అభిప్రాయపడింది. విద్యుచ్ఛక్తికి సంబంధించి వ్యవసాయోపయోగకరమైన సంపులకు, గొట్టపు బావులకు విద్యుచ్ఛక్తినిఅందించగల గ్రామీణ విద్యుదీకరణ వదకాలకు ప్రథమ స్థానం ఇవ్వబడాలని సూచించబడింది. అదేవిధంగా రవాణా, విద్య, పరిశోధన కార్యక్రమాలు కూడా వ్యవసాయాభివృద్ధికి సంబంధించిన వాటికి ప్రాముఖ్యం ఇవ్వబడుతుంది.

మూడవ ప్రణాళికాంతానికి తొమ్మిది కోట్ల టన్నుల ఉత్పత్తి జరుగుతుందని అంచనా వేయబడింది. అయితే మూడవ ప్రణాళిక చివరి సంవత్సరమైన గత సంవత్సరం కనీవినీ ఎరుగని అనావృష్టి సంభవించడం వలితంగా ఏడుకోట్ల 23 లక్షల టన్నుల మాత్రమే ఉత్పత్తి జరిగింది. 1964-65 సంవత్సరంలో ఎనిమిది కోట్ల తొంభై లక్షల టన్నుల ఉత్పత్తి జరిగింది. మూడవ ప్రణాళికాంతానికి తొమ్మిదికోట్ల టన్నుల ఉత్పత్తి జరుగుతుందని, నాల్గవ ప్రణాళికాంతానికి 12 కోట్ల టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి జరుగుతుందని ఆశించబడుతున్నది. అంటే అయిదు సంవత్సరాలలో మూడుకోట్ల టన్నుల అదిరోత్పత్తి అగుచదం జరుగుతున్నదన్నమాట.

ఈ ప్రణాళిక కాలంలో పూర్తిగా ఇరిగేషన్ సౌకర్యాలు ఉన్నప్రదేశాలలో అధికోత్పత్తి నివ్వగల విత్తనాలను ప్రవేశపెట్టాలని సూచించడం జరిగింది.

మధ్యపానంవల్ల గాని, మద్యవ్యాపారం ఎట్లగాని అనర్హులై వున్నవారిని వచ్చే ఇనరల్ ఎన్నికలలో అభ్యర్థులుగా నిలబెట్టరాదని కోరుతూ కొట్టాయం పథ తీర్మానించింది.

అగర్తలాలో తిరిగి ప్రశాంతి

అగర్తలా, ఆగస్టు 30—రెండు రోజుల పాటు సంఘర్షణలు జరిగిన తర్వాత నేడు అగర్తలా పట్టణంలో పరిస్థితి ప్రశాంతంగా వున్నట్టు నేడిక్కడ అధికార రీత్యా ప్రకటించారు.

నిన్న విధించిన కర్ఫ్యూ రేపు ఉదయం ఏడు గంటల వరకు అమలులోవుంటుంది.

పౌర అధికారులకు సహాయపడడానికి వచ్చిన సైనికులు పట్టణంలోని ప్రధాన వీధులలో గస్తీ తిరుగుతున్నారు.

నిన్న కాల్పులలో గాయపడిన బాలుడు నేడు ఆస్పత్రిలో మరణించడంతో మొత్తం మృతుల సంఖ్య రెండుకు పెరిగింది.

శ్రీ కేవల్ సింగ్ మాస్కో ఆగమనం

మాస్కో, ఆగస్టు 30— సోవియెట్ యూనియన్‌లో భారత రాయబారిగా నియమితులైన శ్రీ కేవల్‌సింగ్ నేడిక్కడకు వచ్చారు.

అయనకు భారతదౌత్యోద్యోగి శ్రీ ఆర్. జైపాల్, భారత దౌత్య కార్యాలయ సిబ్బంది స్వాగతం చెప్పారు.

శ్రీ కేవల్‌సింగ్ భారతీయ విలేకరులతో మాట్లాడుతూ మాస్కో రావడం తనకు అత్యంత సంతోషకరంగా వున్నదని అయిన అన్నారు.

పదిశేర్ల బియ్యం అపహరణకు నాలుగు నెలల జైలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాళహస్తి, ఆగస్టు 31— చిత్తూరుజిల్లా సత్యవేడు తాలూకా నాగలాపురం పబ్లిక్ ఇన్‌స్పెక్టరు శ్రీ మనోజిరావు సత్యవేడు స్పెషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేటు ఎదుట ఎల్లప్పనాయుడు అనే హరిజనుడు పదిశేర్ల బియ్యం దొంగిలించాడనే నేరం కింద అభియోగం దాఖలు చేశారు. మేజిస్ట్రేటు ముద్దాయికి నాలుగునెలల కఠినశిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

ప్రభుత్వం తరపున శ్రీ కె. సి. రామచంద్రరాజు వాదించారు.

శ్రీ ఎస్. కె. పాటిల్‌తో శ్రీ నాయక్ చర్చలు

మహారాష్ట్ర మంత్రుల రాజీనామాల సమస్యపై

నాగపూర్, ఆగస్టు 30 — ఇద్దరు మంత్రులు, 16 మంది కాంగ్రెసు శాసనసభ్యులు రాజీనామా చేసిన పరిణామంగా ఏర్పడిన సంక్షోభాన్ని గురించి మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ నేడు కేంద్ర రైల్వే మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్‌తో టెలిఫోన్‌లో మాట్లాడారు.

ప్రతిపక్షాలువిర్వహించినరెండు 'బంద్'ల విషయంలో ప్రభుత్వంవ్యవహరించిన తీరుపై ప్రభుత్వానికి, బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు కమిటీకి మధ్య ఏర్పడిన విభేదాల పరిష్కారానికి శ్రీ నాయక్ చొరవతీసుకొన్నట్టు ముఖ్యమంత్రి సన్నిహిత వర్గాలవారు చెప్పారు.

బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ పి. జి. ఖేర్‌కోను. రాజీనామా సమర్పించిన శాసన సభ్యులతోను శ్రీ నాయక్ త్వరలో చర్చలు జరపగలరని కూడా ఆ వర్గాలవారు చెప్పారు.

ఇది ఇలా వుండగా విద్యాశాఖ ఉపమంత్రి డాక్టర్ ఎస్. ఎస్. కైలాస్ బొంబాయి నుంచి నేటి ఉదయం ఇక్కడకు వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి శ్రీ నాయక్‌తో చర్చలు జరిపారు.

డాక్టర్ కైలాస్ బొంబాయిలో శ్రీ పాటిల్‌తో చర్చలు జరిపారు. బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు కమిటీకి, ప్రభుత్వానికి మధ్య విభేదాల పరిష్కారానికి శ్రీ పాటిల్ సహాయం తీసుకొనాలని అన్నారు. రాజీనామాలను శ్రీ పాటిల్ బలవరచినప్పటికి ఈ విభేదాల విషయంలో అయన చాలా అసంతృప్తి చెందారని శ్రీ కైలాస్ అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ నాయక్ ప్రకటన

శాసనసభ సభ్యత్వానికి, మంత్రి పదవులక

రగిన్నాయుడు ఉద్యమం జిల్లాలలో దుర్భిక్షం

కొన్ని తాలూకాలలో తీవ్రమైనట్టు వార్తలు

ప్రభుత్వం నిర్లక్ష్య విధానానికి నిరసనగా నిరాహారదీక్షకు శ్రీ తరిమెల నాగిరెడ్డి ఉద్యుక్తత

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) అనంతపురం, ఆగస్టు 31— కరవు తాలూకాలలో తీవ్రమైన కరవు వ్యాపించినది. కదిరి బోకు వ్యాపారులు ఒక గంజి కేంద్రాన్ని స్వయంగా నడుపుకుంటున్నారు

ఊరు దగ్గర పొలాలు పొడ్డులో దాదాపు రెండు లేలమంది జనం ఒదవిస్తున్నారు. వారికి రెండుపూటలా గంజికాచి పోస్తున్నారు. ఈ దృశ్యం చూచినవెంటనే ఎంత తీవ్రంగా కరవు వ్యాపించి వుందేనో ఈ పరిస్థితి దాపరించి వుంటుందని అర్థమవుతుంది. కొన్ని జిల్లాలవారు కలబందగడ్డలను పెకలించడం కనిపిస్తుంది. పల్లెలలో ఉత్త చెట్లను పరికి మొదలోవున్న తియ్యని కందమ తింటున్నారు. గేదరాకు వేపుకొని తింటున్నారు. తినదగిన ఆకులన్నీ తడవుల్లో అయిపోయాయట. వేలమంది ఇతర జిల్లాలకు వలస పోయారు.

జిల్లా కలెక్టరు శ్రీ వి. నారాయణరావు, రెవిన్యూబోర్డు మెంబరు శ్రీ భగవాన్‌దాసుగారి తాలూకా గ్రామీణ ప్రాంతాలలో పర్యటించారు. వీరు ఆలీ దావుడు సంభవించిన పుటపలను విచారించారని తెలుస్తున్నది. ఒకరు దావుకు సిద్ధంగా వుండగా గోధుమ పిండిని వంపుకామని వారు చెప్పిపోయినట్లుగా అనుకుంటున్నారు.

అతివాద కమ్యూనిస్టు నాయకులు, శాసన సభ్యులు శ్రీ తరిమెల నాగిరెడ్డి బహిరంగ సభలో మాట్లాడుతూ బ్రిటిషు ప్రభుత్వంలో జరిగిన పరాయం కూడా ఇన్నరుగు జరగలేదన్నారు. పనుల చేయగలిగినవారికి పనులు కల్పించాలని, చేతకానివారికి గంజి కేంద్రాలు నడపాలని, కంపు అప్పులివ్వాలని ఆయన అన్నారు. అసలు ఈ ప్రాంతమంతా కరవు ప్రాంతంగా ప్రకటించవలెనని ఆయన చెప్పారు.

వచ్చే నెల 15వ తేదీన సామూహిక విరమణదీక్ష సాగుతుందని, తాను ప్రజలకోర్కెలు నెరవేరేంతవరకు నిరాహారదీక్ష పాగిస్తానని శ్రీ నాగిరెడ్డి ప్రకటించారు.

కర్నూలు జిల్లా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, ఆగస్టు 31— కర్నూలు జిల్లాలోని ఆలూరు తాలూకా, పత్తికొండ తాలూకాలలోని మద్దికెర, పత్తికొండ ఏరియాలలో దుర్భర క్షామనివారణ సహాయక కార్యక్రమాలకు లక్ష రూపాయలు మంజూరుచేసినట్లు జిల్లా కలెక్టరు శ్రీ కె.పి. నటరాజన్ మొన్న పత్రికా ప్రతినిధులకు తెలియచేశారు.

ఆలూరు, పత్తికొండ తాలూకాలలోని దుర్భర క్షామంతో గుండాల నాగందోన, బెల్లోనా, చిన్నగిరి, మద్దికెర, బూదులు, హోనూరు, పుప్పుకాలకుడ గ్రామాలను రెవిన్యూబోర్డు సభ్యులు శ్రీ ఎన్. భగవాన్‌దాస్ స్వయంగా పరిశీలించారు. అయిన వెంట జిల్లా కలెక్టరు, జిల్లా సప్లయి ఆఫీసరు శ్రీ సూర్యనారాయణ, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు వున్నారు.

శ్రీ భగవాన్‌దాస్ ఆలూరులో ఎమిటి అధ్యక్షులు శ్రీ లింగారెడ్డి ఆధ్వర్యాన విడిది వద్దకు వెళ్ళారు. చుట్టుప్రక్కల గ్రామాలనుంచి వేలాది ప్రజలు వచ్చి తమ కష్టాలతోపాటు, కనీసం త్రాగడానికి మంచి నీరు కూడా గ్రామాలలో లేవని తెలిపారు. ఆయనను దోపిడి చేయడం, లేదా వెట్టి బోర్డు సభ్యులు శ్రీ భగవాన్‌దాస్ పర్యటన వల్ల అయినాసరే తెలుసుకొనవలసినవి నీరు అంటున్నారు.

గిద్దలూరు తాలూకాలోని కంభం చెర్వులో నరివేయబడుతూ చాలినంత నీరు లేకపోవడం వలన మామిడి తోటలు ఎండిపోయే ప్రమాదం ఈ వంవత్సరం సాగుచేయడానికి రైతులు ముందుకు రాలేదు. గిద్దలూరు తాలూకాలోని కొన్ని గ్రామాలలోకూడా అనావృష్టివల్ల దారుణమైనవి.

మార్కాపురం తాలూకా

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మార్కాపురం, ఆగస్టు 31— గత సంవత్సరం వర్షాభావంచే పండలు పోయి ఈ తాలూకాలో తీవ్రమైన క్షామపరిస్థితి ఏర్పడినది. చినరకు బావులలో నీరు సయితం ఇంకిపోయినది. మార్కాపురంపట్టణం, కొలుకుల, పుల్లల చెరువు తదితర గ్రామాలలో కొన్ని మైళ్ళ దూరం నడిచేనేకన్నపనీరు లభించడం లేదు. ఈ విషయం గురించి మార్కాపురం పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ అంకే రామిరెడ్డి అధికారులకు తెలుపుతూ జీపులోపాడికి కరవు పనులు ప్రారంభించవలసినదిగా అభ్యర్థించారు.

ఆలూరు తాలూకాకు మంచినీటి సరఫరా

కర్నూలు, ఆగస్టు 31— ఆలూరు తాలూకాకు చెందిన గ్రామాలకు త్రాగేందుకు మంచినీటిని లారీలద్వారా సరఫరాచేయడం తిరిగి ప్రారంభమయినదని, ఇతర గ్రామాలకుకూడా నీరు కావలసిన పక్షంలో సరఫరా చేయమని డివిజనల్ ఆఫీసర్‌ను ఆదేశించామని జిల్లా కలెక్టరు శ్రీ కె.వి. నటరాజన్ విన్న పత్రికా ప్రతినిధులకు తెలియచేశారు.

అనావృష్టి కారణంగా ఆయాప్రాంతాలలో కరవు కాటకాలతో అలమటిస్తున్న ప్రజలకు సహాయార్థం లక్ష రూపాయలు కేటాయించడం జరిగిందని ఆయన వివరించారు.

రెవిన్యూ బోర్డు సభ్యులు శ్రీ భగవాన్‌దాసు వెంట కలెక్టరు ఇటీవల ఆ ప్రాంతంలో పర్యటించి నప్పుడు మద్దికెర పంచాయతీ సమితి అధ్యక్షులు సహాయ కార్యక్రమాలను తక్షణం ప్రారంభించవలసినదిగా కోరుతూ వారికి వినతిపత్రం సమర్పించారు.

అధిక ధరలకు విశాఖజనసంఘం విరసన

సెప్టెంబరు 12 నుంచి పికెటింగ్ సన్నాహాలు

విశాఖపట్టణం, ఆగస్టు 31— భారతీయ జనసంఘం ఆధ్వర్యాన మండల సంచాలకులు శ్రీ వి. హరి, జిల్లా సంఘం అధ్యక్షులు డాక్టరు ఎల్. లక్ష్మణరావు, పట్టణ సంఘం అధ్యక్షులు డాక్టరు జి. సన్యాసిలింగం, శ్రీ హెచ్.వి. రామమూర్తి, శ్రీ ఎం. హరినాథరావులు, శ్రీకాకుళం జిల్లా కలెక్టరును కలుసుకొని అధిక ధరల అదుపు కోరుతూ విజ్ఞప్తి పత్రం సమర్పించారు. దేశార్థిక పటిష్టత పెంపుకై 15 సూచనలను ఈ విషయ పత్రం పేర్కొన్నది.

సెప్టెంబరు 11వ తేదీలోగా ప్రభుత్వం తమ సూచనల అమలుకు పూనుకొనని పక్షంలో 12వ తేదీనుంచి 14 వరకు జనసంఘం ప్రభుత్వ కార్యాలయాల ముందు పికెటింగ్ చేయనున్నట్టు ఈ పత్రం వివరించి ది. జిల్లా కలెక్టరు విజ్ఞప్తి పత్రాన్ని పరిశీలించి అందజేయగలమని హామీ ఇచ్చారు.

పోలీసుల కస్టడీలో

పికెటింగ్ సందర్భంగా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, ఆగస్టు 31— పట్టణ స్వర్ణకార సంఘం వారు నిన్న ఉదయం ఆందోళన జరిపి కలెక్టరు ఆఫీసుముందు పికెటింగ్ చేశారు. శ్రీ మురళీపూడి సూర్యకోటేశ్వరరావు పర్యవేక్షణలో తమ ఉద్యమం వ్యతిరేక ఘట్టంగా ముందుకు వచ్చిన 15 మంది స్వర్ణకార సత్యాగ్రహులను పోలీసులు కస్టడీలోకి తీసుకొన్నారు.

విజయవాడ

విజయవాడలో సెంట్రల్ ఎక్సైజ్ అసిస్టెంటు కలెక్టరు కార్యాలయంముందు నిన్న స్వర్ణకారులు ప్రదర్శనలు జరిపారు. శ్రీ బంగారు పోసుకాచార్యులు నాయకత్వాన పికెటింగ్ జరిపిన 35 మందిని పోలీసులు కస్టడీలోకి తీసుకొన్నారు. నిన్న మరి అయిదుగురు నిరాహార దీక్ష వహించారు.

నరసరావుపేట

పట్టణంలో నిన్న హర్తాల్ జరిగినది. వివిధ కార్మిక సంఘాల యాజమాన్యాన ఉదయం జరిగినది. హర్తాల్‌లో పాల్గొనవలసినదిగా ప్రజలకు కాంగ్రెసుతో సహా అన్ని పార్టీల వారు విజ్ఞప్తి చేశారు.

తెనాలి

స్వర్ణనియంత్రణం ఉత్తరువు రద్దు కోరుతు స్థానిక స్వర్ణకారులు ఆర్. డి. ఓ. కార్యాలయంముందు నిన్న ప్రదర్శనలు చేశారు. పెద్ద ఊరేగింపు జరిగింది. కార్యాలయంలో ప్రవేశించనున్న 12 మంది స్వర్ణకారులను పోలీసులు అవరణనుంచి అవతలకు తీసుకెళ్ళారు. వెంది, బంగారం వర్తకులు తమ షుకాణాలను సెప్టెంబరు మూడవ తేదీవరకు మూసివేసి హర్తాల్ జరపాలని నిశ్చయించారు.

పాలకొండ

స్థానిక తాలూకా కచ్చేరి ఎదుట 25 మంది స్వర్ణకారులు, సానుభూతిపరులు నిన్న ఉదయంనుంచి నిరశన దీక్ష సాగిస్తున్నారు. వారిలో అడగురు కమ్యూనిస్టులు, నిరాహార దీక్షకు ముందుగా ఊరేగింపు జరిగింది.

కర్నూలు

స్థానిక కలెక్టరు కార్యాలయం ఎదుట శ్రీ టి. ఆంజనేయులు నాయకత్వాన పది మంది స్వర్ణకారులు నిన్న పికెటింగ్ ప్రారంభించారు. కలెక్టరు పర్సనల్ అసిస్టెంటును, మరికొందరు ఉద్యోగులను కార్యాలయంలోకి పోకుండా నిరోధించారు. డి వ్యూటీ పోలీసు సూపరింటెండెంటు శ్రీ కె. వత్తార్ సూపరు పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ సుబ్రహ్మణ్య రెడ్డి సహాయంతో 11 మంది స్వర్ణకారులను 144 సెక్షన్ కింద అరెస్టుచేశారు. స్థానిక సంఘం కార్యదర్శి శ్రీ ఆంజనేయులు ఈ సందర్భంగా ఇప్పటికి 45 మంది దళాలవారిగా నిరాహారదీక్ష కొనసాగించారని పత్రికా ప్రతినిధులకు తెలియచేశారు.

నిర్మల్

స్వర్ణకారులపట్ల సానుభూతి సూచకంగా స్వర్ణ నియంత్రణం దద్దు కోరుతూ నిర్మల్‌కు చెందిన వ్యాపారులు నిన్న హర్తాల్ జరిపారు. కావన సత్యులు శ్రీ పి. బలసారెడ్డి, మునిసిపల్ చైర్మన్ శ్రీ పొన్నెట్టి నాయకత్వాన ఊరేగింపు జరిగింది. రెవిన్యూ డివిజనల్ ఆఫీసుకు ప్రతినిధివర్గం తమ కోరికలు వెల్లడిస్తూ విజ్ఞప్తి పత్రాన్ని అందచేశారు. బహిరంగసభ ఏర్పాటయింది. స్వర్ణనియంత్రణం ఉత్తరువు రద్దుచేయమని ప్రధానమంత్రిని కోరుతూ సభ తీర్మానించింది.

ఎండిపాడులో దొంగ్మి

కొట్టాటవల్ల ఒకని మరణం: అయిదుగురికి గాయాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, ఆగస్టు 31— ఇక్కడికి 30 మైళ్ళదూరంలో వున్న అత్మకూరు తాలూకా వండిపాడులో గ్రామతగాయాల కారణంగా జరిగిన కొట్లాటలో శ్రీ పలా వెంకటరెడ్డి మరణించినట్టు, మరి అయిదుగురు గాయపడినట్టు తెలియవచ్చింది.

గ్రామముఖ్య శ్రీ మబ్బారెడ్డి కూడా గాయపడ్డారు గాయపడినవారి స్థానికప్రభుత్వ వైద్యాలయంలో చేర్పుడ జరిగింది కొట్లాటలో అయుధాలు ఉపయోగించినట్టు తెలియవచ్చింది

ఆ సంఘటన తెలిసినే గూడూరు జిల్లా పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ గోవిందరాజులు, అత్మకూరు పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ రంగారావు దొమ్మీ జరిగిన స్థలానికి హుటాహుటి వెళ్ళారు. పర్యాప్తు జరగుతున్నది. ఎవ్వరిని అరెస్టు చేయడం జరగలేదని వార్త

శ్రీ హరిరావు ప్రకటిస్తూ పిల్లనిచ్చిన మామ ఉత్తర క్రియల అదుపులో అడుగు పెట్టి ... హత్య జరిగినదని తెలుస్తున్నదని తెలిపారు.

హత్య జరిగిన సమాచారం తెలుసుకొని సభ ముగిసినది

విజయనగరం

స్థానిక జనసంఘం ఆధ్వర్యాన బహిరంగసభ జరిగింది. నిరసన తీర్మానం ప్రభుత్వం రాష్ట్రపతి, ముఖ్యమంత్రి, కేంద్ర ఆర్థిక మంత్రి, ప్రధాన మంత్రులకు పంపాలని, తమ కోరికలను ప్రభుత్వం లక్ష్యం చేయని పక్షంలో జిల్లా వ్యాప్తంగా పికెటింగ్ పూనుకోవాలని సభలో తీర్మానం చేయడం జరిగింది.

మండల సంఘం సంచాలకులు శ్రీ వి. కోవడం జరిగింది.



అండర్‌గ్రౌండు రైలుకోసం తీసిన గోతులను పైపైనే పూడ్చడంవల్ల విజయవాడ గ్రాండు ట్రంకు రోడ్డుపై ఒక లారీ కూరుకుపోయిన దృశ్యం

గ్రామాల అభివృద్ధికి పంచ సూత్రాలు

నెల్లూరు కలెక్టరు వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, ఆగస్టు 31— నెల్లూరుతాలూకా ఇడూరు గ్రామంలో "గ్రామాభివృద్ధిపథకం" పథకాన్ని జిల్లా కలెక్టరు శ్రీ ఎన్. కె. మూర్తిశేషరావు ఈ నెల 25వ తేదీన ప్రారంభించారు. అందుకుగాను పంచసూత్రాలను ఆయన సూచించారు.

వ్యాధినిరోధక చికిత్స, కుటుంబ నియంత్రణం, కంపోస్టు, క్రమదానం, చిన్న మొత్తాల పొదుపు అనే అయిదు మార్గాల ద్వారా గ్రామాభివృద్ధి సాధించవచ్చునని ఆయన అభిప్రాయం వెల్లడించారు. అనంతరం బహిరంగ సభ జరిగింది. ఇందు కూడుపేట పంచాయతీసమితి అధ్యక్షులు శ్రీ ఎ. భక్తవత్సలరెడ్డి అధ్యక్షత వహించారు. కలెక్టరు ప్రసంగిస్తూ, తాము చెప్పిన అయిదు సూత్రాలు కనీస కార్యక్రమంక్రింద పూనుకొని నిర్వహించవలసిన ఆవశ్యకతను వివరించారు. స్యములేటివ్ డిపాజిట్ పథకానికి జిల్లాలోని మూడులక్షల పాఠశాల విద్యార్థులలో కనీసం సగంమంది అయినా తలసరి రు॥ చొప్పున విరాళాలు ఇవ్వగలరని ఆయన అభిప్రాయం వ్యక్తీకరించారు. జిల్లాలో రు 20 లక్షల చిన్నమొత్తాల పథకంక్రింద గరిష్ట వసూళ్ళు కావలసి వుండగా ఎనిమిది లక్షలు మాత్రమే పూర్తి అయినట్టు ఆయన వివరించారు.

జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ ఎస్. హరికృష్ణారెడ్డి ప్రసంగిస్తూ, చిన్నచిన్న గ్రామీణ సమస్యలపై అక్కడికి అక్కడే కర్తవ్యాలను చేయవలసినదని కలెక్టరును కోరారు. జిల్లా వ్యవసాయ పశుసంవర్ధక, విద్య, ఆరోగ్యశాఖల అధికారులు గ్రామీణులకు కలిగే సహాయాలను ఇవ్వాలని కోరారు. కోపరేటివ్ సంఘాల రిజిస్ట్రారు, జిల్లాపరిషత్ కార్యదర్శులు జాతీయ పొదుపు ఉద్యమాల అగ్రసైనికుడు శ్రీ ప్రకాశం, పరిషత్ ఇంజనీరు, ఇందుకూడుపేట సమితి ఉపాధ్యక్షులు శ్రీ జి. సుబ్బరామిరెడ్డి ప్రభృతులు కూడ ప్రసంగించారు.

సమితి వి. డి. ఓ. శ్రీ జి. అర్. పిచ్చిరెడ్డి కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు.

కర్నూలులో హోటలుపై 45 మంది దాడి

స్టేట్‌బ్యాంకి ఉద్యోగి అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, ఆగస్టు 31— స్థానికంగానున్న ఒక హోటలులో నిన్న 45 మంది ప్రవేశించి హోటలు ఆస్తి, పాత్రలను నాశనం చేయడానికి యత్నించిన సందర్భంగా ఒక వర్తకుడితో చేయించిన ఒక స్టేట్‌బ్యాంకి ఉద్యోగిని అరెస్టు చేశారు. సమయంలో పోలీసులు రంగంమీదకు వచ్చి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ గొడవలో స్థానిక విద్యార్థులకు ఏమి సంబంధంలేదని జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ కె. శ్రీనివాసన్ పోలీసులకు తెలియజేశారు.

తాడేపల్లిగూడెంలో సినిమా థియేటరుకు ప్రారంభోత్సవం

తాడేపల్లిగూడెం, ఆగస్టు 31— స్థానిక ... లుగల సినిమా థియేటరు శ్రీ విజయా టాకీస్ 28వ తేదీన ప్రొజెక్టరు, తెరలకు పూర్ణాపిచ్చర్స్ అధినేత శ్రీ జి. కామరాజు, శ్రీ బాడిగ శేషగిరిరావు ప్రారంభోత్సవాలు జరుగుతాయి. శ్రీవల సూర్యచంద్రరావు అధ్యక్షత వహించారు.

శ్రీ సూర్యచంద్రరావు కీర్తిశేషులు శ్రీ పూర్ణయ్య అప్పారావు సంస్మరణ చేశారు. శ్రీ అప్పారావుకు మారుగా శ్రీ పాండురంగారావు ఈ థియేటరు విస్తార, శ్రీమంచు వరసింహారావు, డాక్టరు తాతరి సత్యనారాయణమూర్తి ప్రసంగించారు.

విజయవాడలో బియ్యం కొరత

ముఖ్యమంత్రికి సిటీ కాంగ్రెస్ విజ్ఞప్తి

విజయవాడ, ఆగస్టు 31— విజయవాడలో బియ్యం ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, బియ్యం సరిగా లభించడంలేదని ఈ పరిస్థితిని వెంటనే నివారించాలనికోరుతూ విజయవాడ సిటీ కాంగ్రెసు కమిటీవారు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి ఒక విజ్ఞాపన పత్రం సమర్పించారు.

లోగడవున్న చౌకడిపోల పద్ధతి చక్కగా పనిచేసిందని, ఇప్పుడు బోకు వ్యాపారస్తులు మన బియ్యమిచ్చడంవల్ల చిల్లర వర్తకులకు సరాసరి మిల్లర్లనుంచి బియ్యం తెచ్చుకునే అవకాశం పోయిందని ఈ విజ్ఞప్తి పత్రంలో పేర్కొనబడింది. ఇందువల్ల, పర్యవసానగా ప్రజలకు క్వింటాలుకు నాలుగు రూపాయల దొప్పున ఎక్కువ పెట్టవలసివస్తున్నదని, కాబట్టి కొరత ప్రాంతాలకు రాష్ట్రంనుంచి బియ్యం ఎగుమతులను నిలిపివేయాలని అన్ని మిల్లులకు యథాపూర్వకంగా చిల్లరవర్తకులకు సప్లయి చేసేట్టు మిల్లర్లను ఆదేశించాలని, అహోరవాడకం సంస్థ గిద్దంగులలోని బియ్యాన్ని కొరతప్రాంతాలకుపంపవచ్చునని ఈ విజ్ఞప్తిలో పేర్కొనబడింది.

విజయవాడ తాలూకా బియ్యం వర్తకుల సంఘం ఏర్పాటు

విజయవాడ, ఆగస్టు 30— ఈనెల 27వ తేదీన ఇక్కడి క్లాత్ మర్చంట్సు అసోసియేషన్ అల్బర్ట్ హాలులో 77 మంది సమావేశమై విజయవాడ తాలూకా బియ్యం వర్తకుల సంఘాన్ని ఏర్పాటు చేయడానికి నిర్ణయించారు. సమావేశానికి శ్రీ పెడుమాళ్ల వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఆర్గనైజింగు కమిటీకి కార్యదర్శిగా శ్రీ ఎస్. ఎస్. ఆర్. ఎస్.ఎస్. శర్మను, కోశాధికారిగా శ్రీ మద్దపల్లి సత్యనారాయణను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. మరి 21 మంది సభ్యులు.

కొత్తగూడెంలో శ్రీ వెంకటేశ్వరాలయం

నిర్మాణానికి సింగరేణి కాలరీస్ నిబ్బందిచే విరాళం

కొత్తగూడెం, ఆగస్టు 31— స్థానిక వెంకటేశ్వర గనికి ఎదురుగా నున్న తిప్పపై ఒక రూపాయల వ్యయంతో నిర్మించ నున్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి సింగరేణి కాలరీస్ మానేజింగ్ డైరెక్టరు శ్రీ ఎస్.కె. నగుందర్ నిన్న శంకుస్థాపన చేశారు. దేవాలయ నమూనాను తిరుమల తిరుపతి దేవస్థానం ఆమోదించింది.

దేవాలయం సమీపంలో వ్యాయామశాల, పిల్లల పార్కు, పేద నీటి స్నానవాటికై పుష్కరిణి ఏర్పాటు చేయడానికై వన్నాహాలు జరుగుతున్నాయి. సింగరేణి కాలరీస్ నిబ్బంది ఆ కార్యక్రమాలకై ఇప్పటికి రు 30 వేలు విరాళం ఇచ్చింది.

సెంట్రల్ రైల్వేలోని కార్జాత్ - లోనావాలా సెక్షన్‌లోగల దెహూరోడ్డు సమీపాన ఆగస్టు 29వ తేదీన గూడ్సుబండి పట్టాలను తప్పిన కారణంగా బొంబాయి—పూనాల మధ్య రైళ్ళ రాకపోకలకు ఆటంకం కలిగింది.

బందరులో హోటల్సు మూతపడే ప్రమాదం

బియ్యం సరఫరా లేనందున సంభవమని కలెక్టరుకు విజ్ఞాపన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, ఆగస్టు 31— స్థానిక భోజన, కాఫీ హోటల్సు సంఘంవారు నిన్న కృష్ణా జిల్లా కలెక్టరుకు విజ్ఞప్తి పత్రం సమర్పిస్తూ తమ హోటళ్ళలో బియ్యం లేనందున భోజన పదుపాయాలు కల్పించడం కష్టంగా వున్నదని, త్వరితగతిన యోగ్యమైన బియ్యం హోటల్సువారికి కోరినరీతిన వేరుగా మిల్లులనుంచి సరఫరా చేయించవలెనని బియ్యం లేనందువల్ల భోజనహోటల్సు నిర్వహణ సాధ్యపడడంలేదని పేర్కొన్నారు.

బియ్యం సరఫరా లేనికారణంగా హోటల్సు మూసివేసే ప్రమాదం సంభవించగలదని తెలుస్తున్నది.

హోటల్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీ పి. మంజన్న, ఉపాధ్యక్షులు శ్రీ వ్యాపకి గోవిందరావు, తదితరులు కలెక్టరుకు ఈ విజ్ఞప్తిపత్రం అందచేశారు.

ఆదిలాబాద్ జిల్లాకు వెయ్యిటన్నుల ఎరువులు

బొంబాయినుంచి రవాణా అవుతున్నట్టు కలెక్టరు శ్రీ కె. రంగారావు ప్రకటన

రైలు సౌకర్యాలు లేనందున బియ్యం దిగుమతిలో జాప్యం

("ఆంధ్రజ్యోతి" విలేకరి) మంచిర్యాల, ఆగస్టు 31— ఆదిలాబాదు జిల్లాకు వెయ్యిటన్నుల ఎరువులను బొంబాయినుంచి లారీలద్వారా సరాసరి రవాణా చేయించుకుంటున్నట్టు కలెక్టరు శ్రీ కె. రంగారావు ప్రకటించారు.

ఈ వెయ్యి టన్నుల ఎరువులను జిల్లాలోని అన్ని తాలూకాలకు దామాషా ప్రకారంగా పంపకం చేస్తున్నట్టు, తాలూకా హెడ్‌క్వార్టర్స్‌లో వీటిని దింపుతున్నట్టు, పంపిణీకి పంచాయతీ సమితులకు అధికారం ఇచ్చినట్టు ఆయన తెలిపారు.

మామర్ పాస్సెట్ ధారివంత లేదని, సరిపడినంతగా యూరియాను మాత్రం మద్రాసు నుంచి లారీలద్వారా దిగుమతి చేయించయత్నిస్తున్నామని, అది అతి త్వరలోనే రాగలదని శ్రీ రంగారావు వెల్లడించారు.

బియ్యం దిగుమతిలో జాప్యం

ఆదిలాబాద్ జిల్లాకు నెలకు 15 వేల టన్నుల బియ్యంకోటా ఉన్నదని, ఈ కోటా బియ్యం రావడంలో రైలు రవాణా సౌకర్యాలు సరిగా లేనందున బాగిన్లు సరయిన సమయంలో రాకపోవడంవల్ల బియ్యం పంపిణీలో జాప్యం ఏర్పడుతున్నదని ఆయన తెలిపారు.

మంచిర్యాలలో బియ్యం సరఫరా సరిగా లేదని స్థానిక మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ కె. వి. రమణయ్య, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ ఎస్. ఎల్. కాంతం, కార్యదర్శి శ్రీ వి. సత్యయ్య, యువజన కాంగ్రెసు కన్వీనరు శ్రీ కేదార్, శ్రీ వెంకటనరసయ్య కలెక్టరు దృష్టికి తెచ్చారు. అవసరికంగా రేషనింగుపై ప్రజలకు పెట్టి గుర్తింపు కార్డులద్వారా బియ్యాన్ని పంపిణీ చేయించవలెనని వీరు సూచించారు. వీరి సూచనను అమలులో పెట్టడంకొరకు కలెక్టరు హామీ ఇచ్చారు.

జిలాలో జొన్నలు, గోధుమలు, పప్పుధాన్యాలు, కిరోసిన్ సరఫరా పరిస్థితి మాత్రం బాగున్నదని భావిస్తున్నారు.

అబ్కారీ వేలం

జిల్లాలో ఈ సంవత్సరం అబ్కారీ వేలం రు 18 లక్షల పైన పెరిగినదని, దీని వల్ల గత వంవత్సరం వచ్చిన మొత్తంలో ఈ యేడు పెరిగిన దానిని కలుపుకుంటే సుమారు కోటి రూపాయల వరకు అదాయం ఉంటుందని కలెక్టరు శ్రీ కె. రంగారావు తెలిపారు.

వివాహమహోత్సవాలు

విజయవాడ, ఆగస్టు 31— "ఆంధ్రజ్యోతి" ఆఫీస్ లీగల్ ఎడ్వయిజర్ శ్రీ తిరుపురపు సత్యనారాయణకు, శ్రీ తెలిదేవర వెంకట్రావు జ్యేష్ఠ పుత్రిక సౌభాగ్యవతి అచ్యుతకు 28 వ తేదీ మధ్యాహ్నం హైదరాబాద్‌లో శ్రీ రామగోపాల్‌వారి భవనంలో అతివేదికగా వివాహం జరిగింది. వధువుకు పెద్దలు శుభాశీస్సులు అందజేశారు.

* * *

కాళహస్తి, ఆగస్టు 31— మద్రాసులో నివసించే శ్రీ కె. పురాణకృష్ణగుప్త తమ కనిష్ఠ సోదరుడు చిరంజీవి రామచంద్రయ్యకు సౌభాగ్యవతి వానవంబలి చి॥ వివాహం నారాయణ మొదలవీధిలో 67 నెం. ప. కె పి. డి పాఠశాలలో వైభవంగా జరిపారు. సాయంత్రం పాటకచ్చేరి ఏర్పాటు చేశారు.

* * *

విజయనగరం, ఆగస్టు 31— స్థానిక ప్రముఖ వార్డర్ ఎక్కౌంటెంటు శ్రీ వై. వీరభద్రరావు జ్యేష్ఠ కుమార్తె సౌభాగ్యవతి రజనికి బాపట్లకు చెందిన శ్రీ కీర్తిశేషులు శ్రీ పున్నయ్య వెంకటప్పారావు కుమారుడు చిరంజీవి జనార్దనరావుకు ఇచ్చి ఇక్కడి బొడ్డు వారి సత్రంలో 28వ తేదీ ఉదయం వివాహమహోత్సవం వైభవోపేతంగా జరిపారు.

ఆకాశవాణి

శుక్రవారం, సెప్టెంబర్ 2

విజయవాడ
357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, సుప్రభాతం. 6.10 భక్తిరంజని. 6.45 సూక్తిముక్తావళి. 6.50 బజారు ధరలు. 7.15 గాంధీమార్గం. 7.40 అరిపిరాల సత్యనారాయణమూర్తి: వయొలిన్. 8.30 హైదరాబాద్ వలె. మ॥ 11.45 మాధ్యమిక పాఠశాలలకు. 12.05 రాధ, జయలక్ష్మి. 12.30 కార్మికుల కార్యక్రమం. 1.00 వనితావాణి. సా॥ 5.30 స్థానిక ప్రకటనలు. 5.35 లలితసంగీతం. పద్యపఠనం. 6.05 వాద్యబృందం. 6.15 ప్రాంతీయ వార్తలు. 6.25 ముఖ్య ప్రకటనలు. 6.30 వంటకాలు. 7.15 దీక్ష. 7.30 రూపకం. 7.45 ఎ. వి. ఎస్. కృష్ణారావు: పాండురంగరాజు: వయొలిన్. కె. హనుమంతరావు: మృదంగం. ఎ. గోపాలం: పటం. 8.20 విరామ సంగీతం. 8.30 సాహిత్యవందిని. 10.00 అరిపిరాల సత్యనారాయణమూర్తి: వయొలిన్.

హైదరాబాద్ - ఎ
405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం. 6.10 భక్తిరంజని. 6.45 సూక్తి ముక్తావళి. 6.50 వాద్య గోష్ఠి. 7.15 గాంధిమార్గం. 7.40 విరామసంగీతం. 8.30 అశాలతా కులకర్ణి: భయాల్. మ॥ 11.45 మాధ్యమిక పాఠశాలలకు. 12.30 కార్మికులకార్యక్రమం. 1.00 వనితావాణి. 1.40 చిత్రపటే సే. 2.00 లలిత సంగీత్. 2.20 ప్రాదేశిక సంగీత్. సా॥ 5.30 స్థానిక ప్రకటనలు. 5.35 లలిత సంగీతం. 5.50 పద్యపఠనం. 6.15 ప్రాంతీయ వార్తలు. 6.25 ముఖ్యప్రకటనలు. 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి. 7.15 దీక్ష. 7.30 రూపకం. 7.45 కర్నాటక గీతం. సంగీతం.

8.30 సాహిత్యవందిని. 10.00 అశాలతా కులకర్ణి: భయాల్.

హైదరాబాద్ - బి
39.42 మీ (3955 కిలోసై)

ఉ॥ 6.00 హైదరాబాద్ ఎ వలె. 8.30 పళని విజయలక్ష్మి. మ॥ 11.45 హైదరాబాద్ ఎ వలె. 12.30 హైదరాబాద్ ఎ వలె. 2.10 వాద్యసంగీతం. 2.20 హైదరాబాద్ ఎ వలె. సా॥ 5.30 హైదరాబాద్ ఎ వలె. 7.15 హైదరాబాద్ ఎ వలె. 9.20 విరామసంగీతం. 9.30 హైదరాబాద్ ఎ వలె. 10.00 వళవి విజయలక్ష్మి.

మద్రాస్ - ఎ
416.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళగానం. 7.00 బజారు ధరలు 7.10 విరామసంగీతం. 7.30 గాంధి అంజలి. 7.55 విరామ గీతం 9.45 తిరుప్పావై కథలు పీరరామన్: వయొలిన్. 10.30 మధురగీతం. మ॥ 12.00 కార్మికుల కార్యక్రమం. 1.40 వాద్యగోష్ఠి. సా॥ 5.30 వైకం నరసమ్మ. 6.20 చిత్రగానం 6.45 వి. అరుణాచలం: నాదస్వరం. 7.30 వ్యవసాయదారులకు. 8.45 ఈ మాసపుపాట. 10.30 చిత్రగానం.

మద్రాస్ - బి
211.3 మీ (1420 కిలోసై)

ఉ॥ 6.00 మద్రాస్ ఎ వలె. 7.15 వందేమాతరం. 7.30 వి. అరుణాచలం: నాదస్వరం. మ॥ 2.30 విరామసంగీతం. 2.40 పాఠశాలలకు. సా॥ 6.20 స్థానిక ప్రకటనలు. వాణిజ్య వార్తలు. 6.40 విరామ సంగీతం. 7.15 గీతమాలిక. 7.30 జయభేరి 7.45 గీతమాలిక. 8.10 విరామ సంగీతం 8.15 మధురగీతం. 8.55 విరామ సంగీతం. 8.55 పార్లమెంటులో వేడు. 9.20 విరామ సంగీతం.

ఐదవ ఆరవ ఉక్కు ఫ్యాక్టరీ దిగ్బంధత

నాల్గవ ప్రణాళికలో 65 కోట్ల కేటాయింపు

ప్రస్తుతమున్న కర్మాగారాల విస్తరణకు పెద్ద మొత్తం వినియోగం

న్యూఢిల్లీ, ఆగస్టు 31—

అయిదవ, ఆరవ ఉక్కు ఫ్యాక్టరీల స్థలనిర్ణయం సందిగ్ధంగావున్న పుటికి, నాల్గవ ప్రణాళికలో వాటికోసం 65 కోట్ల రూపాయలు కేటాయించారు.

భిలాయ్, దూర్గాపూర్, దుర్గాపూర్ ఉక్కు ఫ్యాక్టరీల విస్తరణకు నాల్గవ ప్రణాళికలో గణనీయమైన మొత్తాన్ని కేటాయించడం జరిగినది. భిలాయ్‌కి 110.50 కోట్లు, రూర్కెలాకు 147 కోట్లు, దుర్గాపూర్ 342.2 కోట్లు కేటాయించారు.

నాల్గవ ప్రణాళిక ముగిసేనాటికి 140 లక్షల టన్నులపైగా ఇనుము ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకొన్నప్పటికి ఉత్పత్తి 110 లక్షలటన్నులకు పైగా పుండకపోవచ్చునని అంచనా వేస్తున్నారు.

ఈ ఉత్పత్తి లక్ష్యం దేశం అవసరాలకు తగినంతగా వుండకపోవచ్చునని భావిస్తున్నారు. ఇప్పటి పరిస్థితి అయిదవ ప్రణాళిక మధ్యకాలం వరకు కొనసాగవచ్చు.

నాల్గవ ప్రణాళిక మూడు సంవత్సరాలలోను సాలీనా పది లక్షల టన్నుల ఉక్కును దిగుమతి చేసుకొనవలసి రావచ్చు. ప్రణాళిక చివరి రెండు సంవత్సరాలు మరింత అధికంగా దిగుమతి అవసరం పెరగవచ్చునని కూడా అంచనా వేస్తున్నారు.

అందుచేత ప్రస్తుతం వున్న ప్రాజెక్టుల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేయవలసిన అవసరం ఎంతైనా వున్నది. అప్పుడే ఉక్కు దిగుమతి తగ్గిపోగలదు.

వచ్చే ప్రణాళికలలో కూడా ఉక్కు ఉత్పత్తి పెంపుదలకు కృషి కొనసాగాలనే సంకల్పంతో ప్రణాళిక సంఘంవున్నట్టు కన్పిస్తున్నది.

అయిదవ, ఆరవ ఉక్కు ఫ్యాక్టరీలను స్థాపన జరిగిన వత్సరంలో వచ్చే ప్రణాళికా మధ్య కాలం నాటికి మరి కొంత అభివృద్ధి సాధించడం సాధ్యపడవచ్చునని అంచనా వేస్తున్నారు.

1969-70 నాటికి అల్యూమినియం ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించడానికి హెచ్చు అవకాశాలు వున్నట్టు కన్పిస్తున్నది.

ఈ అల్యూమినియమ్‌ను ఎగుమతి చేసే దశకు కూడా ఇండియా చేరుకోవచ్చు.

(యు.ఎన్ ఐ)

లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల అమలుకు అధిక కృషి

తాడూరు సర్పంచ్‌లకు శ్రీ చెన్నారెడ్డి ఉద్బోధ

హైదరాబాద్, ఆగస్టు 31— ఎక్కువ భూమిని మాగాణీ సేద్యం క్రిందకు తేవడానికి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం రైతులకు ఇతోధికంగా తోడ్పడగలదని ఆర్థిక మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి మొన్న తాడూరు పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

లిఫ్ట్ ఇరిగేషన్ పథకంవల్ల రైతులకు అధిక ప్రయోజనాలు చేకూరగలవని, ఈ పథకాన్ని సమితి అమలు జరిపిన పిమ్మట సమితి ప్రాంతంలో మొత్తం 40 వేల ఎకరాల భూమి అదనంగా సాగులోనికి రాగలదని శ్రీ చెన్నారెడ్డి తెలియజేశారు.

సమితికి ఎనిమిది లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను మంజూరు చేయడం జరిగిందని, సమితికి కేటాయించిన మొత్తంలో రు. 1,62,843లు ఇందునిమిత్తం వినియోగించబడినదని కూడా ఆయన తెలియజేశారు.

ఉక్కు భూమిని మాగాణి సాగులోనికి తెచ్చే నిమిత్తం లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు సక్రమంగా అమలు జరిగేట్టు చూడవలసిందిగా సర్పంచ్‌లకు ఆయన విజ్ఞప్తిచేశారు.

జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ ఎం. భోజ్ రెడ్డి, సమితి అధ్యక్షుడు శ్రీ కె. బిచ్చిరెడ్డి ప్రభృతులు కూడా ప్రసంగించారు.

అగ్నూరు వద్ద మంచినీటి పరవరా పథకానికి కూడా డాక్టర్ చెన్నారెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ నీలం సంజీవరెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 31— కేంద్ర రవాణా మంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి సెప్టెంబర్ రెండవ తేదీన ఢిల్లీ నుంచి విమానంమీద ఇక్కడికి వస్తారు. తిరిగి మూడవ తేదీ ఢిల్లీ వెడతారు.



పార్లమెంటు సభ్యుడు శ్రీ పి.ఎన్. సప్రూ (ఎడమ నుంచి మూడవ వ్యక్తి) నాయకత్వాన ఆఫ్ఘనిస్థాన్‌లో పర్యటనకు వెళ్ళిన భారతీయ సాంస్కృతిక ప్రతినిధివర్గం. ఫొటోలో ఎడమనుంచి రెండవ వ్యక్తి కుమారి యామిని కృష్ణమూర్తి

వరంగల్లువద్ద చిప్ బోర్డు ఫ్యాక్టరీ నెలకొల్పే యోచన

రాష్ట్ర ప్రభుత్వం పరిశీలన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 31— వరంగల్లు వద్ద ఒక చిప్ బోర్డు ఫ్యాక్టరీ నెలకొల్పే ప్రతిపాదన ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం పరిశీలనలో వున్నది.

వరంగల్లు పరిసర ప్రాంతంలోవున్న అడవులలో ఇందునిమిత్తం కావలసిన ముడి సామగ్రి లభ్యంకాగలదని అటవీశాఖ జరిపిన సర్వేలో వెల్లడైనది.

"జైస్వాల్ వర్గాన్ని వెనుకబడిన జాతుల జాబితాలో చేర్చాలి"

ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగస్టు 31— జైస్వాల్ మత వర్గానికి చెందిన కొందరు బాలికలు నిన్న ముఖ్యమంత్రి దంపతులను వారినివాస గృహంలో కలుసుకొని, ముఖ్యమంత్రికి, శ్రీమతి బ్రహ్మానందరెడ్డికి "రాఖీ"ని కట్టారు.

జైస్వాల్ మతవర్గానికి చెందిన శ్రీ బన్సీలాల్ జైస్వాల్, శాసనసభ్యుడు శ్రీ ఎం.ఎ. రషీద్ ప్రభృతులు కూడా హాజరయ్యారు.

జైస్వాల్ మతవర్గానికి చెందిన కుమారి ప్రభకు రు. 50 లను ఈసందర్భంగా ముఖ్యమంత్రి బహూకరించారు.

జైస్వాల్ జాతిని కూడా వెనుకబడిన తరగతుల జాబితాలో చేర్చవలసిందిగా కోరుతూ శ్రీ బన్సీలాల్ జైస్వాల్ ముఖ్యమంత్రికి ఒక వినతిపత్రాన్ని సమర్పించారు.

గౌలిగూడా, సైఫాబాద్ ప్రాంతాలలో క్రొత్తగా టెలిఫోన్ కనెక్షన్లు

హైదరాబాద్ ఫోన్స్ డిస్ట్రిక్ట్ మేనేజరు వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 31— ప్రస్తుతం నగరంలోని టెలిఫోన్ ఎక్స్ఛేంజి విస్తరణ కార్యక్రమం క్రియారూపం దాలిచేతన్న గౌలిగూడా, సికిందరాబాద్, సైఫాబాదు ఎక్స్ఛేంజి ప్రాంతాలలో కొత్త టెలిఫోన్స్ ఏర్పాటు సాధ్యంకావని టెలిఫోన్స్ డిస్ట్రిక్టు మేనేజరు శ్రీ కె. ఎల్. రెడ్డి నేడు విడుదల చేసిన టెలిఫోన్ డైరెక్టరీలో ప్రకటించారు.

అయితే రంగోమ్యాంటు, నవల్‌నగర్, తారనాక ఎక్స్ఛేంజి ప్రాంతాలలో కొత్తగా టెలిఫోన్ కనెక్షన్లు ఇవ్వడంలో దీనివల్ల ఎట్టి ఇబ్బంది వుండబోదని కూడా ఆయన స్పష్టంచేశారు.

గౌలిగూడా ప్రాంతంలో 1964 అక్టోబరు వరకు, సైఫాదు ప్రాంతంలో 1966 ఏప్రిల్ వరకు, సికిందరాబాదులో 1965 డిసెంబరు వరకు వచ్చిన దరఖాస్తులన్నింటికీ, కొత్తగా టెలిఫోన్ కనెక్షన్లు ఇవ్వడం జరిగినట్టు ఆయన వివరించారు.

నేడు విడుదల చేసిన కొత్త టెలిఫోన్ డైరెక్టరీలో టెలిఫోన్ ఎక్స్ఛేంజి తోన్‌లను వివరించే రంగుల మ్యాపును కూడా పొందుపరచడం జరిగినది.

క్రీడాభిరామం

అంతర్జాతీయ టెన్నిస్ టోర్నమెంట్:

కెన్ ఫ్లెచర్‌పై ఆర్. కృష్ణన్‌కు ఘనవిజయం

పెషావర్, ఆగస్టు 31— ఇక్కడ మొదలైన అరీసీర్ కప్ ఇంటర్నేషనల్ టెన్నిస్ టోర్నమెంట్‌లో ప్రముఖ భారతీయ క్రీడాకారుడు రామనాథన్ కృష్ణన్, ఆస్ట్రేలియాకు చెందిన కెన్‌ఫ్లెచర్‌ల మధ్య జరిగిన ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో రామనాథన్ కృష్ణన్ 6-2, 8-6 స్కోర్లతో ఘనవిజయాన్ని సాధించాడు.

ఎగ్జిబిషన్ ఫుట్‌బాల్ మ్యాచ్‌లో సింగపూర్‌పై ఇండియాకు ఓటమి

సింగపూరు, ఆగస్టు 31— షేర్డేకా సోకర్ టోర్నమెంటులో తృతీయ స్థానం పొందిన ఇండియా జట్టు నిన్న రాత్రి ఇక్కడ జరిగిన ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో సింగపూరు జట్టుపై ఓటమి పొందింది. ఇండియా ఓటమి అందరికీ ఆశ్చర్యం కలిగించింది.

అయితే, అట జరుగుతున్నంతసేపు ఇండియా జట్టు అద్వితీయ ప్రతిభను కనబరిచింది. సింగపూరు గోలుకీపర్ మంచి దిట్టకావడం వల్ల, ఇండియా జట్టు గోల్ చేయడానికి ఎంతగా ప్రయత్నించినప్పటికి లాభం లేకపోయింది.

విజయానికి కారణమైన ఒకే ఒక గోలును సింగపూరు జట్టు ఆట ప్రారంభమైన 22 వ నిమిషంలో స్కోరు చేయగలిగింది.

విద్యార్థుల జట్టుచే రెండవ ఇన్నింగ్స్‌లో 5 వికెట్లకు 120

జూనియర్ జోనల్ క్రికెట్ ఫైనల్ రెండవరోజు ఫలితాలు

హైదరాబాద్, ఆగస్టు 31— ఇక్కడ నిన్న విద్యార్థుల సంయుక్త జట్టు, సికిందరాబాదు XI జట్టుమధ్య జరిగిన జూనియర్ జోనల్ క్రికెట్ ఫైనల్స్ రెండవ రోజు పోటీలో ఆట ముగిసేనాటికి విద్యార్థులజట్టు రెండవ ఇన్నింగ్స్‌లో అయిదు వికెట్ల నష్టానికి 120 పరుగులను పూర్తిచేసింది.

ఆట ముగియడానికి ఇంకా గంట సమయముండగా వర్షం రావడంవల్ల ఆటకు అంతరాయం ఏర్పడింది.

మొన్న జరిగిన ఆటలో మొదటి ఇన్నింగ్స్‌లో వీరు ఏడు వికెట్లకు 102 పరుగులను స్కోరుచేసిన సికిందరాబాదు జట్టు నిన్న ఉదయం 129 పరుగులకే ఆలౌట్ అయింది. వర్షంవల్ల నిన్న ఆటకు అంతరాయంకలిగిన సమయానికి, విద్యార్థులజట్టు రెండవ ఇన్నింగ్స్‌లో అయిదు వికెట్లకు 120 పరుగులను సాధించగలిగింది.

అధ్ పిచ్చర్ ముఖ్తార్, విజయకుమార్ లిడుపురూ కలిసి సికిందరాబాదు జట్టుమంచి మూడు వికెట్లను స్వాధీనం చేసుకున్నారు. ముఖ్తార్ రెండు వికెట్లకు 24 పరుగులు, విజయకుమార్ 8.4 ఓవర్స్‌లో నాలుగు వికెట్లకు 17 పరుగులను సాధించారు.

విద్యార్థుల జట్టు రెండవ ఇన్నింగ్స్ ఆటలో స్కిప్పర్ జహూర్-ఉల్-హసన్ అద్వితీయ ప్రతిభను కనబరచి 35 పరుగులను చేశాడు. వీరితో అయిదు బౌండరీలు కూడా వున్నాయి.

స్కోరు వివరం:

విద్యార్థుల సంయుక్త జట్టు: రెండవ ఇన్నింగ్స్: తుంబ్రస్ బ్యాటింగ్ 38, సీతపర్ 17, సందర్ 5, జహూర్ 35, జావిద్ సుల్తాన్ 0, ముఖ్తార్ 3, విజయకుమార్ బ్యాటింగ్ 0. ఎక్స్‌ట్రాలు 17, మొత్తం అయిదు వికెట్లకు 120.

వికెట్ల పతనం: 1-40, 2-61, 3-100, 4-109, 5-120 బౌలింగ్: నాగ్రే 5-0-16-0, వీఎస్ 9-1-6-0, నారాయణ్ 18-2-31-2, సుధాకర్ 9-4-26-0; శంకర్ 4-0-8-0, మణి 4-0-11-3.

కేశవరావు మెమోరియల్ ట్రోఫీ టేబుల్ టెన్నిస్ పోటీలు

హైదరాబాద్, ఆగస్టు 31— రెండవ వార్షిక స్పోర్ట్స్ జర్నలిస్టుల టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్సు ఇక్కడ సెప్టెంబరు అయిదవ తేదీనుంచి జరుగుతాయి.

పోటీలలో గెలుపొందిన వారికి కేశవరావు మెమోరియల్ ట్రోఫీ ఇవ్వబడుతుంది. ఎంట్రీలను రెండవ తేదీవరకు స్వీకరిస్తారు.

హైదరాబాదు బాస్కెట్‌బాల్ రెఫరీల సంఘం

సికిందరాబాదు, ఆగస్టు 31- హైదరాబాదు బాస్కెట్‌బాల్ రెఫరీస్ అసోసియేషన్ సమావేశం నిన్న ఇక్కడ జరిగినది. అసోసియేషన్ చైర్మన్‌గా శ్రీ కాయ్యూల్ హర్కారు ఎన్నుకొన్నారు.

కన్వీనరుగా శ్రీ వాల్టర్ దేవియర్‌నుకూడా సమావేశంలో ఎన్నుకున్నారు.

మంగోలియన్‌కు ఆసియా చదరంగం ఛాంపియన్‌షిప్

జెరూసలేమ్, ఆగస్టు 31— ఇక్కడ మొన్నటితో సమాప్తమైన ఆసియన్ జోన్ చదరంగం ఛాంపియన్ షిప్ పోటీలలో, ఛాంపియన్ షిప్‌ను మంగోలియాకు చెందిన లాప్సరన్ సుయాగ్ మార్బురెన్ గెలుచుకున్నాడు.

వచ్చే సంవత్సరం యూరోప్‌లో జరగనున్న ప్రపంచ చదరంగం పోటీలలో ఆసియా తరపున సుయాగ్ మార్బురెన్ పాల్గొంటాడు.

హైదరాబాద్

శ్రీ కె. జయప్రకాశ్‌రావు అండ్ కో వారి వద్ద నేటి దరవరలు ఈవిధంగా వున్నాయి (ఫోన్ నెం.43989).

హైదరాబాద్, ఆగస్టు 31—

(దరలు 100 కె. జి. లకు)

వరుపు	125.00	135.00
కందులు	85.00	90.00
ఎర్రకందులు	75.00	80.00
పెసలు	90.00	93.00
మినుములు	110.00	115.00
శనగలు	150.00	154.00
శెనగపప్పు	88.00	93.00
వెల్లంగి	65.00	82.00
తెల్లజొన్న	68.00	69.00
సిరి	500.00	545.00
చింతపండు	130.00	175.00
బెల్లగడ్డలు	39.00	43.00
ఉప్పులు	135.00	140.00
నువ్వులు	250.00	280.00
వత్తిగింజలు	80.00	90.00
పెద్ద కందిపప్పు	118.00	121.00
చిన్న కందిపప్పు	108.00	114.00
పెసరపప్పు	120.00	130.00
కరియాలు	285.00	300.00
ఇలాతికాయ	90.00	100.00
ఇలాతి పలుపులు (పెద్దవి)	260.00	275.00
ఇలాతిపలుపులు (చిన్నవి)	175.00	182.00
ఇముదాలు	135.00	140.00
నువ్వపప్పు	140.00	147.00
రోలుములు	145.00	154.00
ఎర్ర గోధుమలు	115.00	120.00
తెల్లగోధుమలు	130.00	135.00
చింతపప్పు	132.00	135.00
పసుపు మూట (10 కి. గ్రా)	48.00	

వెటరినరీ ఉద్యోగుల సాధకబాధకాలు

మంత్రి శ్రీ రామచంద్రారెడ్డికి విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగస్టు 31— రాష్ట్ర ఐ. ఎన్. టి. యు సి. అధ్యక్షుడు శ్రీ టి. సంజీవరెడ్డి నాయకత్వాన ఆంధ్ర ప్రదేశ్ వెటరినరీ ఉద్యోగులసంఘం ప్రతినిధివర్గం ఇటీవల ఆహార మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డిని కలుసుకొని, మిల్క్‌ప్రాజెక్టు ఉద్యోగుల సాధక బాధకాలను, ఆ శాఖలోని అధికారులు అవలంభిస్తున్న "కార్మిక వ్యతిరేక" విధానాలను గురించి వివరించారు.

ఉద్యోగుల సమస్యలను గురించి, డిపార్టుమెంటు అధికారులు అవలంబిస్తున్న "కార్మిక వ్యతిరేక" విధానాలను గురించి పరిశీలించి తగిన చర్యలను గైకొన గలనని మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ఆ ప్రతినిధివర్గానికి హామీ విచ్చారు.

మంత్రి శ్రీ రామచంద్రారెడ్డిని కలుసుకొన్న ప్రతినిధివర్గంలో సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. ఎ. రషీద్, ప్రదాన కార్యదర్శి శ్రీ తజామల్ హుసేన్, మిల్క్ ప్రాజెక్టు బ్రాంచి కార్యదర్శి శ్రీ ఎం. ఎం. బేగ్ ప్రభృతులు వున్నారు.

సహకారశాఖ మంత్రి శ్రీ తోట రామస్వామి

హైదరాబాద్ అగస్టు 31— మనూర్‌లోని వరంగల్ కోవరేటివ్ మార్కెటింగ్ సొసైటీ గ్రామీణ గిడ్డంగికి, రాష్ట్ర సహకారశాఖ మంత్రి శ్రీ తోట రామస్వాము సెప్టెంబరు నాలుగవ తేదీన ప్రారంభోత్సవం చేస్తారు. ఆరోజు సాయంత్రం వరంగల్లులో జిల్లా మార్కెటింగ్ సొసైటి మండి లెవల్ గిడ్డంగికి శంకుస్థాపన చేస్తారు. కోవరేటివ్ సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ల మండలికి ప్రసంగిస్తారు. శ్రీ వెంకటేశ్వర కోవరేటివ్ రైస్ మిల్లుల ఆవరణలో మండి లెవల్ గిడ్డంగులకు ప్రారంభోత్సవం చేసి ప్రసంగిస్తారు

వరంగల్లుజిల్లాలో అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థుల జాబితా

స్వతంత్రపార్టీ ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 31— వచ్చే జనరల్ ఎన్నికలలో వరంగల్ జిల్లానుంచి అసెంబ్లీకి పోటీ చేయడానికి ఈ క్రింది అభ్యర్థులను వరంగల్లుజిల్లా స్వతంత్రపార్టీ ఎన్నిక చేసింది.

నర్సంపేట: శ్రీ ఎన్. రంగారావు, డోర్నకల్: బి. బి. నాయక్, మానుకోట: శ్రీ మాకల నరసింహారెడ్డి, వర్ధన్నపేట: శ్రీ మాదర్ల జగన్నాథం, చెన్నూరు: శ్రీ కె. చంద్రమౌళేశ్వరరావు, హనమకొండ: శ్రీ అర్. రామకృష్ణయ్య, జనగాం: శ్రీ లింగాల రామదయాకరరెడ్డి, దోమ్మాట: శ్రీ పి. రామరెడ్డి, వరంగల్లు: జి. అనంతపుపయవాలు, చెరియాల: శ్రీ దేవదానం, పార్లమెంటుస్థానాలు: వరంగల్లు: శ్రీ పి. గోపాలరావు, ఖమ్మం: శ్రీ గాదె బిమోదర్‌రెడ్డి, సిద్దిపేట: శ్రీ బి. ఎమ్. కె కాశి.

శ్రీ వి. కె. కృష్ణమీనన్ హైదరాబాద్ రాక

హైదరాబాద్, ఆగస్టు 31— మాజీ రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నిన్న ఇక్కడ జరిగిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అడ్వొకేట్ల సంఘం సమావేశంలో ప్రసంగించారు.

హైకోర్టులో విచారణ జరుగుతున్న ఒక కేసు సందర్భంగా హైదరాబాద్ వచ్చిన శ్రీ కృష్ణమీనన్‌ను, అడ్వొకేట్ల సమావేశంలో ప్రసంగించవలసిందిగా ఆహ్వానించారు.

"నన్ను ఆహ్వానించినందుకు మీకందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఇంకొక పారి మిమ్మల్ని తప్పక కలుసుకొంటాను" అని శ్రీ కృష్ణమీనన్ తన ప్రసంగాన్ని క్లుప్తంగా ముగించారు.

అడ్వొకేట్ల సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ ఆర్. వేణుగోపాల్ కొలత ప్రసంగిస్తూ, అడ్వొకేట్ల సాధకబాధకాలను వివరించి వాటి పరిష్కారానికి తోడ్పడవలసిందిగా శ్రీ మీనన్‌కు విజ్ఞప్తి చేశారు.

ధరలు

విజయవాడ, ఆగస్టు 31—

కొల్లరికాయలు [1000]

విజయవాడలో కొత్తవి	320.00
పాతవి	360.00
పాలకొల్లులో కొత్తవి	310.00
పాతవి	350.00
జమలాపురం పాతవి	320.00
కొత్తవి	300.00

బులియన్ మార్కెట్

నెండి 1 కిలోగ్రాము	352.00
" 10 గ్రాములు	3.60

కమామిసు మార్కెట్

ఓపెనింగ్

మద్రాసు, ఆగస్టు 31

పేకుళవగమూలి	410.00
ఆముదంమూలి	375.00
పేకుళవగనెండి	47.50
పేకుళవగపప్పు	170.00

గవర్నరు శ్రీ భానుప్రకాశ్ కేరళ పయనం

హైదరాబాద్, ఆగస్టు 31— రాష్ట్ర గవర్నరు శ్రీ భాను ప్రకాశ్ రేపటి నుంచి ఇక్కడ నుంచి ఐదురోజుల కేరళ వెళ్ళారు.

విజయవాడ — శ్రీ సరస్వతీ పిక్చర్ ప్యాలెస్
విశాఖపట్టణం — శ్రీ లక్ష్మీటాకీస్
గుంటూరు — శ్రీ కృష్ణా పిక్చర్ ప్యాలెస్

నేడే చూడండి!
మ్యాటినీతో ప్రారంభం
రాజేంద్రకుమార్ సమర్పించు
మీనాకుమారి, ధర్మేంద్ర, శశికళ మరియు 500 లకు పైగా నాట్యతారలు నటించిన
ఫ్రాంటియర్ మెయిల్
ఈస్ట్‌మన్ కలర్
నిర్మాత-దర్శకుడు ఓ.పి. రల్హాన్
సంగీతం రవి
శ్రీవెంకటేశ్వరమహిమ రిలీజ్
థియేటర్లవద్ద ప్రతిరోజూ ప్రతి ఆటకూ ఒక గంట ముందుగా మొదటి రెండు తరగతులకు అడ్వాన్స్ బుకింగ్ కలదు.

MGB
ఎం. జి. బ్రదర్సు లారీ సర్వీసు
హెచ్. ఒ. ఎదిమ్మిగనూర్ (కర్నూలు జిల్లా)
1966 ఆగస్టు 19 వ తేదీనుంచి
మద్రాసు - బెంగుళూరు
మధ్య ఇరువైపులకు ప్రతిరోజూ ఎక్స్‌ప్రెస్ పార్సెల్ సర్వీసును నడుపుచున్నారు.
ఇదివారకు మైసూర్ స్టేట్‌లో ఈ దిగువచోట్లను
1. భద్రావతి 2. కడూర్ 3. చిక్‌మంగళూర్ 4. హాసన్ 5. హోరనర్సిపూర్ 6. మైసూరు 7. మాండ్య 8. అర్సికెరె 9. రత్నపుర
తెలంగాణాలో
వరంగల్లు - ఖమ్మంమెట్టు
లందును కూడా కొత్త బుకింగ్ ఆఫీసులను ప్రారంభించారు.
మీ ఆదరాభిమానములు కోరుచున్నారు.

అధిక రాలుబడిగల వరి పండించండి
తైచుంగ్ నేటివ్-1 వరి పెంచండి మరియు క్రిములు, రోగములకు ప్రొబైలాక్టిక్ ట్రీట్‌మెంటు ఉపయోగించి కంట్రోలు చేయడం గమనించండి

తైచుంగునేటివ్-1 వరి అధిక రాలుబడిగల రకానికి చెందింది. వరియొక్క తీవ్రస్థితి, వ్యవసాయ పరిస్థితిలో పెంచినట్లయితే 50 క్వింటాళ్ళు(160 మౌండ్స్) వరకు రాలుబడి యిచ్చును. క్రిములను, రోగాలను దరిచరనీయకుండా మందుల నుపయోగించి అధిక రాలుబడి సాధించండి.

1. స్ట్రెప్టో సైక్లిన్ మరియు ఆర్గానో మెర్క్యూరియల్స్‌లో విత్తనాలను శుద్ధిచేయవలెను.
2. విత్తుట చల్లిన 15 రోజుల తర్వాత మొదటిసారిగా ఇన్‌సెక్టిసైడ్‌ను చల్లి మరియు రెండవసారిగా ఇన్‌సెక్టిసైడ్‌తో పంగిసైడు-1ను కలిపి వంగడానికి రెండు రోజుల ముందుగా చల్లవలెను
3. నారుమడిన 15, 30, 45, 60 రోజులకు వరుసగా నాలుగుసార్లు స్ప్రే చేయవలెను. మొదటి రెండుసార్లు ఇన్‌సెక్టిసైడ్, స్ట్రెప్టో సైక్లిన్ మిక్చర్. మూడవసారి స్ట్రెప్టో సైక్లిన్ & ఆరియోఫంగిన్. నాలుగవసారి ఇన్‌సెక్టిసైడ్ స్ట్రెప్టో సైక్లిన్ & ఆరియోఫంగిన్ కలిపి స్ప్రే చేయవలెను.
4. బ్లాక్‌పాస్పైడ్ ఉపయోగించి ఎలుకలను కంట్రోలుచేయవచ్చును.

గమనిక: పంటను నాశనంచేసే రోగాలున్న ప్రాంతాలలో ఆరోఫంగిన్ ఉపయోగించి పంటను కాపాడవచ్చును.

ఇండోర్ (మధ్యప్రదేశ్) కటక్ (ఒరిస్సా) బిహార్‌షరీఫ్ (బీహార్) సి. టి. ఒ. గౌడౌన్ వద్దగల ఎస్. ఎస్. సి పక్షయి యూనిట్స్, ఢిల్లీ, విజయవాడ (ఆంధ్రప్రదేశ్) పంత్‌నగర్ (ఉత్తరప్రదేశ్) వద్దగల మొక్కల సంరక్షణా కేంద్రాలలో స్ట్రెప్టోసైక్లిన్ దొరుకును.

వివరాలకు, మీరు ఎక్కడున్నా ఇతర సమస్యలకు దయచేసి స్థానిక అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసరును సంప్రదించండి.

ఇస్యూడ్ బై
నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ లిమిటెడ్
(ఎ, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అండర్‌టేకింగ్)
4 చెట్టేపటేల్ నగర్, న్యూ ఢిల్లీ-8.

Printed and Published by K. L. N. Prasad at Vijaya Printers Ltd., VIJAYAWADA—2.
Editor: Narla Venkateswara Rao.